

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


కృష్ణా డెల్టాకు నేడు పట్టిసీమ నీటి విడుదల
- మంత్రి నిమ్మల వెల్లడి
4

12 జిల్లాలకు కొత్త కలెక్టర్లు
3

చరిత్రలో నిలిచేలా పెంచన్న పంపిణీ: జవహర్
8




## ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

పాలనలో మార్పు కనిపించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

- ఇసుక, రోడ్లు, నిత్యావసరాల ధరల నియంత్రణపై సమీక్షలు
- జనం ఇబ్బందులు తొలగించే విషయంలో తక్షణ చర్యలు, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలి
- నూతన ఇసుక విధానం, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు త్వరలో ప్రత్యేక ప్రణాళిక
- రోడ్ల మరమ్మతులపై వెంటనే దృష్టి సారించాలి

2

### 6న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం

- చంద్రబాబు లేఖపై రేవంత్ సానుకూల స్పందన
- ప్రజాభవన్‌లో చర్చించుకుందామని తిరిగి లేఖ



4

### ఉత్తరప్రదేశ్‌లో సత్సంగంలో తొక్కిసలాట

## 117 మంది మృతి

ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లా రతీభాన్‌పూర్‌లో మంగళవారం నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమం విషాదాంతమైంది. ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 117 మంది మృతి చెందారు. 150 మందికి పైగా గాయపడ్డారు. వీరిలో మహిళలు, పిల్లలే ఎక్కువగా ఉన్నారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. భోలే బాబాగా పిలుచుకునే నారాయణ సకార్ హరి సత్సంగంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్న సందర్భంగా ఈ తొక్కిసలాట జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

13



### పొలిటికల్ పెన్‌కౌంటర్



విభజన సమస్యల పరిష్కారానికి భేటీ అవుదామంటూ చంద్రబాబు రాసిన లేఖపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. సమస్యలను కలిసి పరిష్కరించుకుందాం. తెలుగు రాష్ట్రాల పరస్పర సహకారానికి ముఖాముఖి చర్చలు అవసరం. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల తరఫున ఆహ్వానమంటూ ప్రతి లేఖలో పేర్కొన్నారు.

అటుచూస్తే తెలంగాణం
ఇటు చూస్తే నవ్యాంధ్రం!
వేరు వేరు పేర్లయినా...
తెలుగుజాతి సమున్నతం!!

ఇద్దరుగా విడిపోయి..
ఒక్కటిగా కలిసిపోతు-
తెలుగుజాతి ప్రగతికొరకు..
మనసారా మమేకమవుతు!

రమ్మంటే వస్తానని
లేఖ రాసె చంద్రన్నా..!
అంతకంటె హ్యాపీగా
రారమ్మనె రేవంతన్న!!

సంక్షేమం, పురోగతి
ఇద్దరికీ ప్రాధాన్యం!
తగులుమిగులు చిక్కులకు
దొరకునింక సమాధానం!!

-మహాదేవ

### విమర్శలకు తావులేకుండా

## పకడ్బందీగా మెగా డీఎస్సీ

అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం



- న్యాయపరమైన వివాదాలు లేకుండా ముందుకెళదాం
- గత నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకున్నవారికి ఫీజు మినహాయింపు
- పాఠశాలల్లో ప్రణాళికాబద్ధంగా అకడమిక్ కేలండర్ రూపకల్పన
- టెట్, మెగా డీఎస్సీ నిర్వహణపై సమీక్ష

3

### నైపుణ్యాభివృద్ధితో ఉపాధి కల్పనకు పెద్దపీట

- పకడ్బందీగా స్కిల్ సెన్సెస్ నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు
- స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

3

### నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

- బడ్జెట్ ప్రతిపాదనలపై కేంద్ర పెద్దలతో చర్చ

2

### గంజాయి కేసుల్లో అసలైన దోషులను శిక్షిస్తాం

రాష్ట్ర హోం మంత్రి అనిత హెచ్చరిక



5

### వైసీపీ పాలనలో పంచాయతీలు నిర్వీర్యం



- గ్రామాల నుంచి నిధులు మళ్లింపు తప్పితే పైసా ఇచ్చింది లేదు
- నిధులు, పథకాలు, రావాల్సిన వాటాలపై దృష్టి సారిస్తాం
- జల్ జీవన్ మిషన్ నిధులతో రాష్ట్రమంతటా తాగునీరు అందిస్తాం
- కాలుష్యరహిత పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం
- మీడియాతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

5

### సమస్యల పరిష్కార వేదిక.. లోకేష్ 'ప్రజాదర్బార్'!

- రాష్ట్రం నలుమూలల నుంచి విన్నపాల వెల్లువ

7

### సీఎం చంద్రబాబుతో బెల్జియం బృందం భేటీ

- రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలపై చర్చ

2

### వైసీపీ నేతల అక్రమార్జనను.. ఆర్ఆర్ చట్టంతో రాబట్టండి

- సీఎం చంద్రబాబుకు యనమల లేఖ

4

చైతన్యరథం

# ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

## పాలనలో మార్పు కనిపించాలని సీఎం చంద్రబాబు ఆదేశం



- ఇసుక, రోడ్లు, నిత్యావసరాల ధరల నియంత్రణపై సమీక్షలు
- జనం ఇబ్బందులు తొలగించే విషయంలో తక్షణ చర్యలు, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలి
- నూతన ఇసుక విధానం, నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణకు త్వరలో ప్రత్యేక ప్రణాళిక
- రోడ్ల మరమ్మతులపై వెంటనే దృష్టి సారించాలి

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీ, దెబ్బతిన్న రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. సచివాలయంలో ఆయా శాఖల మంత్రులు, అధికారులతో మంగళవారం సీఎం సమీక్షలు నిర్వహించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు అనేక సమస్యల్లో ఉన్నారని... వాటి పరిష్కారానికి సత్వర చర్యలుతీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. దీనికి అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యల తీవ్రత దృష్ట్యా తక్షణమే ఎలాంటిచర్యలు తీసుకోవాలి... దీర్ఘకాలికంగా ఎటువంటి ప్రణాళికలు అమలు చేయాలి అనే విషయంపై నిర్దిష్టమైన విధానాలతో అధికారులు పనిచేయాలని సీఎం అన్నారు.

### ఇసుక లభ్యత.. నూతన ఇసుక పాలసీపై సమీక్ష

మొదటి సమీక్షలో భాగంగా రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీపై సీఎం సమీక్షించారు. 2014 నుంచి 2019 వరకు ఇసుక సరఫరాలో అమలు చేసిన పాలసీలను, ఆ తరువాత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన విధానాలను అధికారులు వివరించారు. 2016 లో అప్పటి టీడీపీ ప్రభుత్వం తెచ్చిన ఉచిత ఇసుక పాలసీవల్ల వచ్చిన ఫలితాలు... తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పాలసీలు మార్చడం వల్ల జరిగిన నష్టాన్ని సీఎం దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వ విధానాలతో ఇసుక కొరత, ధరల భారంతో నిర్మాణ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొందని అధికారులు వివరించారు.ఇసుక క్వారీల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, ప్రైవేటు వ్యక్తులు, ఏజెన్సీలకు ఇసుక క్వారీలను అప్పగించడంతో సరఫరా, అమ్మకాల్లో ఇబ్బందులు వచ్చాయని అధికారులు తెలిపారు. సీసీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్, ఆన్‌లైన్ విధానం సరిగా లేకపోవడం వల్ల అక్రమాలు జరిగాయని అధికారులు అన్నారు. ప్రైవేటు ఏజెన్సీలు ఎంత మేర తవ్వకాలు జరిపాయి, ఎంత మేర అమ్మకాలు జరిపాయనే విషయంలో కూడా నాడు ఎటువంటి పరిశీలన, పర్యవేక్షణ జరగలేదని తెలిపారు.

అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... తక్షణం నిర్మాణ రంగానికి అత్యవసరమైన ఇసుకను అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నిర్మాణాలకు ఇసుక కొరత లేకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతం స్టాక్ పాయింట్లలో అందుబాటులో ఉన్న ఇసుకను సరఫరా చేసేందుకు ఉన్న వెసులుబాటును చూడాలని సీఎం ఆదేశించారు. ఇసుక కొరత సమస్యను తీర్చడం, ధరలను నియంత్రించడంపై దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది లేని విధంగా నూతన ఇసుక పాలసీని రూపొందించాలన్నారు. దీని కోసం సమగ్ర సమాచారం, ఆలోచనలతో రావాలని అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వంలో ఇసుక విషయంలో ఎటువంటి అక్రమాలు, అవినీతికి అవకాశం లేని... ప్రజలకు ఇబ్బందులు కలిగించని పాలసీని తీసుకొస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### రహదారుల దుస్థితిపై రెండో సమీక్ష

అనంతరం రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిపై సీఎం సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయని సీఎం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో రోడ్లను బాగు చేయడం ఒక విధానం అయితే...తక్షణం ప్రజల కష్టాలు తీర్చేందుకు రహదారులపై గుంతలు పూడ్చడం, వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై ఫోకస్ పెట్టాలని సూచించారు. ఎన్ని కిలోమీటర్ల మేర రోడ్లు.. ఏ మేర దెబ్బతిన్నాయి అనే విషయంలో సత్వరమే నివేదికలు సిద్ధం చేయాలన్నారు. రోడ్ల మరమ్మతులకు సంబంధించి సాంకేతికంగా అందుబాటులోకి వచ్చిన కొత్త విధానాలపై అధ్యయనం చేయాలని సూచించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నప్పటికీ వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై ప్రణాళికను రూపొందించాలని సూచించారు. ఆర్థిక సమస్యలు ఉన్నా...ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యం ఇస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు.

### నిత్యావసర ధరల భారం తగ్గించాలి

నిత్యావసర సరుకుల భారం తగ్గించేందుకు అవసరమైన చర్యలుతీసుకోవాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిత్యావసర సరుకుల ధరలపై వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, సివిల్ సప్లయిస్ శాఖ అధికారులు, మంత్రులతో సమీక్ష చేశారు. బియ్యం, కందిపప్పు, టమోటా, ఉల్లి ధరల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. డిమాండ్‌కు సరిపడా సరఫరా లేక కంది పప్పు ధర అంతకంతకూ పెరుగుతోందని అధికారులు తెలిపారు. అలాగే టమోటా, ఉల్లిపాయల ధరలు ఒక్కోసారి అనూహ్యంగా పెరగడం వల్ల ప్రజలపై భారం పడుతోందని అధికారులు వెల్లడించారు. ధరలనియంత్రణకు ఏ చర్యలు తీసుకోవాలనేదానిపై ప్రణాళికతో రావాలని సీఎం సూచించారు. నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు ఆయా సరుకుల దిగుమతుల కోసం అవసరమైన చోట కేంద్రంతో కూడా సంప్రదింపులు జరుపుదామని సీఎం అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 122 రైతు బజార్లు ఉన్నాయని అధికారులు చెప్పగా... వాటినిర్వహణ సరిగాలేక వాటిఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం నెరవేరడం లేదని సీఎం చంద్రబాబు అన్నారు. ఈమూడు సమీక్షల్లో మంత్రులుకొల్లు రవీంద్ర, బీసీ జనార్థన్‌రెడ్డి, కే.అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్‌తోపాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పారిస్‌లో మరో అరకు కాఫీ కేఫ్

- నాంది ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా వెల్లడి
- ఇది చాలా గొప్ప వార్త... సీఎం చంద్రబాబు హర్షం

అమరావతి: ఫ్రాన్స్ రాజధాని పారిస్ లో మరో అరకు కాఫీ కేఫ్‌ను ప్రారంభించబోతున్నట్లు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా తెలిపారు. దీనిపై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. అరకు కాఫీని ప్రపంచ వ్యాప్తం చేస్తున్న నాంది ఫౌండే షన్‌కు ఆనంద్ మహీంద్రా బోర్డ్ ఛైర్మన్‌గా ఉన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ కొన్ని రోజుల కిందట అరకు కాఫీ గురించి ట్వీట్ చేసిన సంగతి తెలిసిందే. 2016లో అప్పటి సీఎం చంద్రబాబుతో కలిసి అర కు కాఫీ తాగుతున్న ఫొటోను మోదీ పం చుకున్నారు. దీనిపై ఆనంద్ మహీంద్రా స్పందించారు. అరకు కాఫీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పేరెన్నికగన్న బ్రాండ్ గా అవతరించిందని పేర్కొన్నారు. ఇప్పటికే తాము ఫ్రాన్స్ రాజధాని పారిస్ లో అరకు కాఫీ కేఫ్‌ను తెరిచామని, త్వరలోనే రెండో కేఫ్‌ను కూడా ప్రారం భించబోతు న్నామని తెలిపారు. అరకు కాఫీ ఉత్పా దన, బ్రాండ్ ఆవిర్భావంలో ఏపీ సీఎం చంద్రబాబు కృషి కూడా ఉం దని ఆనంద్ మహీంద్రా కొనియాడారు.

దీనిపై సీఎం చంద్రబాబు స్పందిం చారు. పారిస్‌లో మరొక అరకు కాఫీ కేఫ్... ఇది చాలా గొప్ప వార్త. అరకు కాఫీ తన స్థాయికి తగిన విధంగా అంత ర్జాతీయంగా గుర్తింపు పొందుతూ ముం దుకు వెళుతుండడం సంతోషం కలిగి స్తోంది. నాంది ఇండి యా ఫౌండేషన్‌కు చెందిన అరకునోమిక్స్, గిరిజన్ కోఆపరే టివ్ కార్పొరేషన్ చేయి చేయి కలిపి ఓ ఆలోచనకు వాస్తవరూపం కల్పించాయి. మన గిరిజన సోదర సోదరీమణుల జీవి తాలను మార్చివేశాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి భవిష్యత్తులో మరిన్ని విజయ గాథలను వినాలని ఉంది" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

- బడ్జెట్ ప్రతిపాదనలపై కేంద్ర పెద్దలతో చర్చ

అమరావతి: కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడాల్సిన అంశాలపై మంత్రులు పయ్యావుల, నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డి, అధికారులతో సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఢిల్లీ టూర్‌లో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, కేంద్రమంత్రుల ఎదుట ప్రస్తావించాల్సిన అంశాలపై మంత్రులు, అధికారులతో కలిసి ముఖ్యమంత్రి కసరత్తు చేశారు. పోలవరం, రాష్ట్ర విభజన హామీలు, పెండింగ్ సమస్యలు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ఏపి ప్రాజెక్టులు, స్కీములు కేంద్రం నుంచి రాబట్టాల్సి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి ప్రధానికి వివరించి.. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు వీలైనన్ని ఎక్కువ నిధులు సేకరించేలా ప్రణాళికలు రూపొందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# సీఎం చంద్రబాబుతో బెల్జియం బృందం భేటీ

- రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలపై చర్చ
- వాణిజ్య, పారిశ్రామిక వర్గాలకు అనుకూల వాతావరణం సృష్టిస్తామన్న చంద్రబాబు



అమరావతి: బెల్జియం దేశానికి చెందిన వాణిజ్య, పరిశ్రమల ప్రతినిధుల బృందం సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో భేటీ అయింది. భారత్‌లో బెల్జియం రాయబారి దిదీర్ వాండెర్ హాసెల్ట్ నేతృత్వంలో వచ్చిన బెల్జియం బృందం చంద్రబాబుతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై చర్చించింది.దీనిపై చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. బెల్జియం రాయబారి వాండెర్ హాసెల్ట్ నాయకత్వంలో వచ్చిన వాణిజ్య, పరిశ్రమల ప్రతినిధుల బృందంతో సమావేశమయ్యానన్నారు. ఏపీలో వ్యాపారవర్గాలకు అనుకూలంగా ఉండే వాతావరణాన్ని సృష్టించేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలను ఆహ్వానిస్తున్నామని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈమేరకు బెల్జియం బృందంతో సమావేశం తాలూకు ఫొటోలను కూడా చంద్రబాబు పంచుకున్నారు.

# పాఠశాల పైకప్పు పెచ్చులూడి ఆరుగురు విద్యార్థులకు గాయాలు

- మెరుగైన వైద్యం అందించాలన్న మంత్రి లోకేష్
- నిబంధనలు పాటించని పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆదేశం

కడప: వైసీపీకి చెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డికి సంబంధించిన ప్రైవేటు పాఠశాలలో పైకప్పు పెచ్చులూడి ఆరుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. వారిలో ఇద్దరికి బలమైన గాయాలు కాగా... నగరంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కడప నగరంలోని అక్కయ్యపల్లిలో సాయిబాబా ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి గదిలో మంగళవారం మధ్యాహ్నం స్లాబు పెచ్చులు ఊడి పడ్డాయి.

ఈ ప్రమాదంలో ఆరుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. వెంటనే వారిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. విషయం మీడియా దృష్టికి రావడంతో విద్యార్థులను తిరిగి పాఠశాలకు తీసుకెళ్లారు.

ఈ ఘటనపై ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. కడప జిల్లా అక్కాయపల్లిలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పైకప్పు కూలి ఆరుగురు విద్యార్థులు గాయపడిన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. సంబంధిత విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించాను. నిబంధనలు పాటించకుండా స్కూలు నడుపుతున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని నారా లోకేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్కూల్ బస్సును ఢీకొట్టిన లారీ

- క్లీనర్ మృతి, 15 మంది విద్యార్థులకు గాయాలు
- ప్రమాదంపై స్పందించిన మంత్రి లోకేష్

కావలి: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి వద్ద మంగళవారం ఉదయం ఓ స్కూల్ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో క్లీనర్ చనిపోగా, 15 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. దీంతో గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. ప్రమాదం గురించి తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆసుపత్రులకు వెళ్లి చిన్నారులను, వారి తల్లిదండ్రులను పరామర్శించారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పిన ఎమ్మెల్యే.. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

### ప్రమాదంపై స్పందించిన మంత్రి నారా లోకేష్

కావలి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. కావలి సమీపంలో పాఠశాల బస్సును లారీ ఢీకొన్న ఘటన తనను తీవ్ర ఆందోళనకు గురిచేసిందన్నారు. ప్రమాదం లో క్లీనర్ చనిపోవడం బాధాకరం అని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన చిన్నారులకు తక్షణమే మెరు గైన వైద్యం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించి నట్లు తెలిపారు. స్కూలు యాజమాన్యాలు బస్సులన్నిం టినీ కండిషన్‌లో ఉంచుకోవాలని సూచించారు. బస్సుల ఫిట్ నెస్ విషయంలో అత్యంత అప్రమత్తతతో వ్యవహ రించాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు.

## జర్నలిస్టులకు టోల్ ఫీజు మినహాయించండి

- కేంద్రమంత్రి గడ్కరీకి ఎంపీ కలిశెట్టి వినతి



ఢిల్లీ: జర్నలిస్టుల ఇబ్బందుల గురించి తెలుగుదేశం పార్టీ ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు స్పందించారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గుర్తింపు పొందిన జర్నలిస్టులకు టోల్ ప్లాజాల్లో రుసుముల చెల్లింపు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో మంగళవారం ఢిల్లీలో కలిశెట్టి సమావేశం అయ్యారు. వివిధ అంశాల గురించి ప్రస్తావిస్తూనే జర్నలిస్టుల సమస్య గురించి మాట్లాడారు. గుర్తింపు పొందిన జర్నలిస్టులకు టోల్ ఫీజు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. సమాజం పట్ల జర్నలిస్టులు అంకితభావంతో పనిచేస్తున్నారని గుర్తుచేశారు. ఇందుకు అక్రిడిటేషన్ ఉన్న విలేఖరులను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. అలా చేయడం వల్ల జర్నలిస్టులకు మేలు జరుగుతోందని వివరించారు. కొన్ని సందర్భాల్లో వార్తల సేకరణ కోసం జర్నలిస్టులు సుదూరం ప్రయాణించాల్సి వస్తోందని ఎంపీ అప్పల నాయుడు వివరించారు. అందుకోసం తమ సొంత ఖర్చులు భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. జర్నలిస్టులకు టోల్‌ప్లాజా నుంచి మినహాయిస్తే మేలు జరుగుతుందని అభిప్రాయ పడ్డారు. సమాజ శ్రేయస్సు కోసం, అంకితభావంతో.. నిబద్ధతతో పనిచేసే జర్నలిస్టుల కోసం తన విన్నపాన్ని పరిశీలించాలని కోరారు. ఈ మేరకు నితిన్ గడ్కరీ కి వినతి పత్రం మెమోరాండం సమర్పించారు. అప్పలనాయుడు చేసిన వినతికి గడ్కరీ సానుకూలంగా స్పందించారని తెలుస్తోంది.

# విమర్శలకు తావులేకుండా పకడ్బందీగా మెగా డీఎస్సీ

### అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం

- న్యాయపరమైన వివాదాలు లేకుండా ముందుకెళదాం
- గత నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకున్నవారికి ఫీజు మినహాయింపు
- పాఠశాలల్లో ప్రణాళికాబద్ధంగా అకడమిక్ కేలండర్ రూపకల్పన
- టెట్, మెగా డీఎస్సీ నిర్వహణపై సమీక్ష



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మెగా డీఎస్సీని ఎటువంటి విమర్శలకు తావీయకుండా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వ హించాలని అధికారులను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రా నిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. టెట్, మెగా డీఎస్సీ నిర్వహణపై పాఠశాల విద్య ఉన్న తాధికారులతో మంత్రి లోకేష్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. టెట్ నోటిఫికేషన్ విడుదల, మెగా డీఎస్సీ నేపథ్యంలో అధికారులతో పలు అంశాలపై చర్చించారు. టెట్, మెగా డీఎస్సీ మధ్య ఎక్కువ సమ యం ఉండాలని అభ్యర్థుల నుంచి విజ్ఞప్తులు వస్తు న్నందున డీఎస్సీ ఎప్పుడు నిర్వహించాలనే అంశంపై అభ్యర్థులు, విద్యార్థి,యువజన సంఘాల నుంచి అభి ప్రాయ సేకరణచేయాలని సూచించారు. సిలబస్ విషయంలో సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారంపై మంత్రి ఆరా తీశారు. సిలబస్‌లో ఎటు వంటి మార్పులు చెయ్యలేదు..ఈ ఏడాది ఫిబ్రవరిలో ఏ సిలబస్‌తో అయితే టెట్ నిర్వహించామో అదే సిలబస్‌తో జూలైలో పరీక్ష నిర్వహించ బోతున్నామని అధికారులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకొ చ్చారు.సిలబస్ వివరాలను https://aptet.apcfss.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని, సిలబస్‌లో ఎటువంటి మార్పులు చెయ్య లేదని, పాత సిలబస్‌తో టెట్‌నిర్వహణ అంటూ సోషల్‌మీడియాలో జరుగుతు న్న ప్రచారంలో నిజంలేదని అధికారులు తెలిపారు.

వయో పరిమితి సడలింపుపై చర్చించి నిర్ణయం మెగా డీఎస్సీలో కొన్ని జిల్లాలకు పలువిభాగాల్లో తక్కువ పోస్టులు వచ్చాయంటూ పలువురు అభ్యర్థు లు తనని కలిసిన విషయాన్ని అధికారుల వద్ద లోకేష్ ప్రస్తావించి వివరాలు అడిగారు. ప్రకాశం జిల్లాలో ఉపాధ్యాయుల పదోన్నతులపై కొంతమంది కోర్టును ఆశ్రయించారని, దీనివల్ల పోస్టులు తగ్గాయని అధి కారులు వివరణ ఇచ్చారు.అనంతపురం, శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాల్లో పోస్టులకు సంబంధించి న్యాయపర మైన వివాదాలను పరిష్కరించి పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అధికారులను లోకేష్ ఆదేశించారు. స్కూళ్ల మూసివేతకు సంబంధించి గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 117వలన ఎటువంటి నష్టం కలి గిందన్న విషయమై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదే శించారు. మెగా డీఎస్సీలో వయోపరిమితి సడలింపు అంశాలను అధికారులు మంత్రి దృష్టికి తేగా, దీనిపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటా మన్నారు. ఎన్ని కలకు ముందు గతప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్య ర్థులకు ఈ డీఎస్సీలో ఫీజు మినహాయింపు ఇవ్వాలని సమావేశం లో నిర్ణయించారు.

ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఔట్ సోర్సింగ్ కింద పనిచేస్తున్న 1633 మంది బోధన సిబ్బంది డిమాండ్ల పై అధ్యయనం చేసి వారికి నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై రిపోర్ట్ ఇవ్వాల ని అధికారులను లోకేష్ కోరారు.

### విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్నభోజనం

విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు లోకేష్ సూచించారు. మెనూ ఎలా ఉండాలనే విష యమై విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అభిప్రాయ సేకరణ చేయాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో పాఠశాలల్లో పారిశుద్ధ్యం, తాగునీరు వంటి అంశాల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎటువంటి విమ ర్శలకు తావులేకుండా పకడ్బందీగా వ్యవహరించా లని ఆదేశించారు. ప్రైవేటు పాఠశాలలకు అనుమతు ల రెన్యువల్ విషయంలో అనవసరమైన ఆంక్షలు విధించవద్దని, ప్రైవేటు, ప్రభుత్వరంగాల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడమే అంతిమంగా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రణాళికాబద్ధమైన అకడమిక్ క్యాలండర్ రూపొం దించి, నిర్ణీత సమయానికి పరీక్షల నిర్వహణతోపాటు విద్యార్థులను వివిధరకాల క్రీడల్లో కూడా ప్రోత్సహిం చాలన్నారు. ఈ సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్, కమిషనర్ సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధితో ఉపాధి కల్పనకు పెద్దపీట

- పకడ్బందీగా స్కిల్ సెన్సెస్ నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు
- స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో విద్యార్థుల కు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాల కల్పనకు ప్రభు త్వం కట్టుబడి ఉందని విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్ మెంట్‌శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ మం గళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర యువతలో నైపుణ్యాలను గుర్తించి ఆయావిభాగాల్లో శిక్షణ ఇప్పిం చేందుకు ప్రభుత్వం స్కిల్ సెన్సెస్(నైపుణ్య గణన) కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్కిల్ సెన్సెస్‌లో వివిధ శాఖలను భాగస్వామ్యం చేయడానికి విధివిధా నాలపై ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా ఏపీఎస్ఎస్‌డీసీ, పరిశ్రమలశాఖ ఆధ్వర్యాన గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఇంటింటి సర్వే నిర్వ హించడానికి గల అవకాశాలపై చర్చించారు. దేశం లోని వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అధ్యయనం చేసి, మెరుగైన విధానా లతో తదుపరి ప్రణాళికలను సిద్ధం చేయాలని మంత్రి లోకేష్ అధికారులకు సూచించారు. ఇందుకోసం అధికారులు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలను పరిశీలించాలని సూచించారు. విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఈ సమీక్షలో స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ సెక్రటరీ సౌరభ్ గౌర్, ఏపీఎస్ఎస్‌డీసీ ఎండీ రాజబాబు, డీఈటీ నవ్య, సీఈవో సీడ్ యాప్ శ్రీనివాసులు, ఏడీజీ న్యాక్ దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

### 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లు

అమరావతి: రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేశారు. 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

**కొత్త కలెక్టర్‌లు వీరే..**

1. శ్రీకాకుళం - స్వప్నిల్ దినకర్
2. పార్వతీపురం మన్యం - శ్యామ్‌ప్రసాద్
3. అనకాపల్లి - కె.విజయ
4. అంబేద్కర్ కోనసీమ - రావిరాల మహేష్‌కుమార్
5. కడప - లోతేటి శివశంకర్
6. పల్నాడు - అరుణ్‌బాబు
7. నెల్లూరు - ఒ.ఆనంద్
8. తిరుపతి - డి.వెంకటేశ్వర్
9. అన్నమయ్య - చామకూరి శ్రీధర్
10. సత్యసాయి - టి.ఎస్. చేతన్
11. నంద్యాల - బి రాజకుమారి
12. విశాఖ - హరేంధిరా ప్రసాద్

## ఏపీకి కేంద్రం అండగా నిలవాలి

- నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి విజ్ఞప్తి

ఢిల్లీ: అటు రాష్ట్ర విభజన వల్ల, ఇటు ఐదేళ్ల వైసీపీ పాలన వల్ల తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ అభి వృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని నంద్యాల టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ కుదేలయింద న్నారు. ఏపీకి ఒక భారీ పరిశ్రమ కానీ, ఒక్క ఐటీ కంపెనీ కూడా రాలేదన్నారు. లోక్‌సభలో మంగళ వారం ఆమె తొలిసారి మాట్లాడారు. హైదరాబాద్ ప్రగతిలో చంద్రబాబు ముద్ర ఉంది. విభజిత ఏపీ కూడా చంద్రబాబు హయాంలో అభివృద్ధి పథంలో నడిచింది. అయితే వైసీపీ పాలనలో రాష్ట్రంలో అభి వృద్ధి పూర్తిగా పడకేసింది. పారిశ్రామికంగా, ఉపాధి పరంగా వెనుకబడింది. అందుకే ఆంధ్రప్రదేశ్ ఇవాళ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. రాజధాని అమరావతికి ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. వైసీపీ అధికారంలోకి రాగా నే మూడు రాజధానులని మాట మార్చింది. మూడు రాజధానులపేరుతో కాలయాపన చేస్తూ ఎక్కడా ఒక్క ఇటుక కూడా పేర్చలేదు. టీడీపీ హయాంలో పోలవ రం నిర్మాణం 70శాతానికి పైగా పూర్తయితే వైసీపీ ప్రభుత్వం ఒక్కశాతం పనులు కూడా చేయలేకపో యింది. కేంద్రం ఇచ్చిన రూ.వేల కోట్ల నిధులను పక్కదారి పట్టించింది. అధికారాన్ని అడ్డు పెట్టుకుని లిక్కర్, ల్యాండ్, శాండ్ మాఫియాను ఆ పార్టీ నడి పించింది. కేంద్ర ప్రభుత్వం ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రానికి కావాల్సిన సహాయ సహకారా లు అందించాలని శబరి విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

## కృష్ణా డెల్టాకు నేడు పట్టిసీమ నీటి విడుదల

- మంత్రి నిమ్మల వెల్లడి



ఏలూరు: గత ప్రభుత్వం రాష్ట్రంలోని ఇరిగేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. మంగళవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఆయన ఎత్తిపోతల పథకాలకు నీటి విడుదలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం విలేకరులతో నిమ్మల మాట్లాడుతూ బుదవారం పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 7:27 గంటలకు పట్టిసీమ నుంచి నీరు విడుదల చేస్తామన్నారు. కృష్ణా డెల్టాకు సాగు, తాగునీటి సమస్య రాకుండా నీరు విడుదల చేస్తున్నామన్నారు. పట్టిసీమకు 7 వేలు, తాడిపూడికి 870, పురుషోత్తపట్నంకు 3,500, పుష్కరకు 1,225 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తామన్నారు. గోదావరి నుంచి ఏటా మూడు వేల క్యూసెక్కుల నీరు వృథా అవుతోందని, 2019లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే 2020 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తయి ఉండేదన్నారు. పోలవరానికి జగన్ ఓ శాపమని, ఇరిగేషన్ వ్యవస్థని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. పట్టిసీమ, పురుషోత్తపట్నం ప్రారంభించిన ఘనత చంద్రబాబుకే చెందుతుందని అన్నారు. గతంలో జగన్ అసెంబ్లీలో మాట్లాడుతూ పట్టిసీమ కాదు.. ఒట్టిసీమ అని విమర్శించారని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు అదే పట్టిసీమ కృష్ణా డెల్టా, రాయలసీమకు సాగు, తాగునీటికి ఆధారంగా మారిందని అన్నారు. ప్రస్తుతం 30 లక్షల ఎకరాలకు తాగు, సాగు నీటిని కృష్ణా డెల్టాకు అందిస్తున్నాం అని చెప్పారు. రాష్ట్రంలో ఇతర రిజర్వాయర్లు నిండితేనే ఆగస్టులో సాగు నీరు వస్తుంది.. అలాంటి పరిస్థితిని పట్టిసీమ ద్వారా మార్చాం అని అన్నారు. పులిచింతల ప్రాజెక్టులో 30-35 టీఎంసీల నీరు రిజర్వ్ చేస్తారని, అయితే ప్రస్తుతం అర టీఎంసీ మాత్రమే రిజర్వాయర్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారని తెలిపారు. ఇది పూర్తిగా జగన్ నిర్లక్ష్యమేనని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు వద్ద అంతర్జాతీయ నిపుణుల బృందం క్షుణ్ణంగా పరిశీలిస్తుందని, త్వరలోనే ప్రాజెక్టుకు సంబంధించిన సలహాలు, సూచనలు నివేదిక రూపంలో కేంద్రానికి అందిస్తారని నిమ్మల తెలిపారు. అంతకుముందు పోలవరం ప్రాజెక్టులోని స్పిల్ వే ఫిష్ లాడర్, అప్పర్ కాఫర్ డ్యాం, తదితర ప్రాంతాలను నిమ్మల రామానాయుడు పరిశీలించారు. అనంతరం అధికారులతో, అంతర్జాతీయ నిపుణుల బృందంతో ఆయన భేటీ అయ్యారు.



రాప్తాడు నియోజకవర్గం వెంకటాపురం గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరుచేయుమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి వినతిపత్రం అందజేసిన వెంకటాపురం గ్రామస్థులు..

# 6న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం

- చంద్రబాబు లేఖపై రేవంత్ సానుకూల స్పందన
- జ్యోతిరావు పూలే భవన్‌లో చర్చించుకుందామని తిరిగి లేఖ





హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఈనెల 6న హైదరాబాద్‌లో జరగనుంది. తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మధ్య కీలక భేటీకి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. విభజన సమస్యలు పరిష్కరించుకునేందుకు సమావేశం ఏర్పాటు చేయాలని చంద్రబాబు నాయుడు రాసిన లేఖకు సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. చర్చల ప్రతిపాదనను స్వాగతిస్తూ చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి తిరిగి లేఖ రాశారు.

ఇరు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి సిద్ధమని రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రజలందరి తరఫున, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ నెల 6వ తేదీ శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే భవన్‌లో ముఖాముఖీ భేటీకి చంద్రబాబును ఆహ్వానిస్తున్నట్టు రేవంత్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు. మీరు రాసిన లేఖను చదివాను. నన్ను ఉద్దేశించి సహృదయ పదాలు ఉపయోగించిన మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలలో అసాధారణ విజయం సాధించినందుకు మీకు అభినందనలు తెలియజేస్తున్నాను. స్వతంత్ర భారతదేశంలో నాలుగవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి అరుదైన రాజకీయ నాయకుల జాబితాలో మీరు చేరారు. ఈ సందర్భంగా మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా మీకు, నాకు మధ్య ప్రతిపాదిత ముఖాముఖి భేటీకి పూర్తిగా ఏకీభవిస్తున్నాను. విభజన చట్టానికి సంబంధించిన అన్ని పెండింగ్ సమస్యలను పరిష్కరించడం నిజంగా అత్యవసరం. ఇరు రాష్ట్రాల ప్రజలకు మెరుగ్గా సేవలు అందించడానికి, పరస్పర సహకారం, ఆలోచనల పంచుకునే విషయంలో ఇరువురి మధ్య వ్యక్తిగత సమావేశం అవసరమని భావిస్తున్నానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా ఈ సమావేశంలో చర్చించాల్సిన అజెండాను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఈనెల 6న జరిగే సమావేశానికి ఏర్పాట్లు చేయాలని తెలంగాణ అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్ ఆదేశించారు. సహచర మంత్రులు, ఉన్నతాధి కారులతోనూ ఈ విషయమై సీఎం రేవంత్‌రెడ్డి చర్చించనున్నారు.

### రెండు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న అంశాలు

పునర్విభజన చట్టంలోని తొమ్మిదో షెడ్యూల్ లో ఉన్న ఆర్టీసీ, రాష్ట్ర ఆర్థిక సంఘం తదితర 23 కార్పొరేషన్ల ఆస్తులపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. పదో షెడ్యూల్‌లోని తెలుగు అకాడమీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీ వంటి 30 సంస్థల ఆస్తులు, సేవలపై కూడా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. రాజ్ భవన్, హైకోర్టు, లోకాయుక్త, కార్మిక సంక్షేమ నిధి, వాణిజ్య పన్నులు, విద్యుత్ సంస్థల బకాయిలపైనా వివాదాలు ఉన్నాయి.

రెండు రాష్ట్రాల అధికారులతో కేంద్ర హోంశాఖ పలు సమావేశాలు నిర్వహించి నప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదు. ముఖ్యమైన చిక్కులను ముఖా ముఖి చర్చలతో పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని ఏపీ సీఎం చంద్రబాబు చొరవ చూపడం తో... రెండు రాష్ట్రాల మధ్య ఏళ్ల తరబడి పెండిం గులో ఉన్న విభజన సమస్యలు కొలిక్కి రావొచ్చని ఇరు రాష్ట్రాలు ఆశిస్తున్నాయి.

# వైసీపీ నేతల అక్రమార్జనను... ఆర్ఆర్ చట్టంతో రాబట్టండి

- సీఎం చంద్రబాబుకు లేఖ రాసిన సీనియర్ నేత యనమల
- ఆర్థిక మంత్రిగా తనకున్న అనుభవంతో పలు సూచనలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు లేఖ రాశారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తన పరిశీలనలలో ఉన్న కొన్ని సూచనలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఐదేళ్లపాటు వైసీపీ నేతలు సహజవనరులను కొల్లగొట్టి దోచుకున్న అక్రమార్జనను రెవెన్యూ రికవరీ యాక్ట్(ఆర్ఆర్ యాక్ట్)లేదా ప్రత్యేకమైన చట్టంతో రాబట్టాలని సూచి ంచారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం చేసిన ఆర్థిక నష్టాన్ని అధిగమించేందుకు ప్రస్తుత ప్రభుత్వం చేపట్టి న పురోగతి చర్యలు అభినందనీయమని యనమల కొనియాడారు. ఆర్థిక మంత్రిగా పనిచేసిన అనుభ వంతో కొత్త ప్రభుత్వానికి 15 అంశాలను ఆయన సూచించారు. ఎన్నికల మ్యానిఫెస్టో అమలుకు తోడ్పా టు ఇవ్వటంతోపాటు రాష్ట్ర ఖజానా,ఆర్థిక ఆరోగ్యాన్ని ఈ సూచనలు మెరుగుపరుస్తాయని యనమల అభిప్రాయపడ్డారు.

### సీఎఫ్ఎంఎస్ ద్వారానే బిల్లుల చెల్లింపులు

పన్ను ఆదాయాలను క్రమబద్ధీకరించడం, సహే తుకమైన స్థిర రుణాలు, ఇప్పుడు ఉన్నదాని కంటే ఎక్కువ గ్రాంట్-ఇన్-ఎయిడ్ తదితర అంశాలపై కేంద్రాన్ని అభ్యర్థించాలని యనమల సిఫార్సు చేశా రు. వేస్ అండ్ మీన్స్, ఓడీని జాగ్రత్తగా వినియోగిం చుకోవాలని సూచించారు.ఆదాయ, వ్యయాలు తగ్గిం చుకోవాలని,సంక్షేమ పథకాలకు అర్హులకు అందించ టం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.మూలధన వ్యయం లో లీకేజీలను అరికట్టాలని, ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రా మిక గమ్యస్థానంగా మార్చాలని యనమల తన లేఖ లో పేర్కొన్నారు. సమృద్ధిగా ఆదాయాన్ని అందించే సహజ వనరులను రక్షించాలని కోరారు. ఎస్ఆర్బీ ఎం చట్టంలో ఉన్న ఆర్థిక క్రమశిక్షణ మార్గదర్శకా లను కచ్చితంగా పాటించడం ద్వారా లోటును ప్రస్తు తానికి నియంత్రించి.. రాబోయే సంవత్సరాల్లో తగ్గిం చాలని సూచించారు. బిల్లుల చెల్లింపులు సీఎఫ్ఎం ఎస్ ద్వారా మాత్రమే చేయాలన్నారు.రాష్ట్రంలో ఆర్థిక పురోగతి, శ్రేయస్సు కోసం అనుకూల వాతావరణా న్ని వేగవంతం చేసేందుకు ప్రబలంగా ఉన్న అవినీతి ని నిర్మూలించాలని పేర్కొన్నారు. చంద్రబాబు దార్శ నిక నాయకత్వం, సుపరిపాలన పట్ల నిబద్ధతతో రాష్ట్రం సుస్థిర ఆర్థిక వృద్ధిని సాధిస్తుందని యనమల ఆకాంక్షించారు.

# చంద్రబాబుపై టీఎంసీ ఎంపీ అనుచిత వ్యాఖ్యలు

## సమర్థవంతంగా తిప్పికొట్టిన నంద్యాల ఎంపీ శబరి



ఢిల్లీ: ఏపీ సీఎం చంద్రబాబుపై లోక్‌సభలో తృణ మూల్ కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ మంగళవారం చేసిన అనుచిత వ్యాఖ్యలను నంద్యాల టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి సమర్థవంతంగా తిప్పికొట్టారు. కల్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ... మోదీ సర్కారు లోక్‌సభలోకి రెండు ఊతకర్రల సాయంతో అడుగుపెట్టిందని ఎద్దే వా చేశారు. ఒక ఊతకర్ర నితీశ్‌కుమార్ పార్టీ, రెండో ఊతకర్ర చంద్రబాబు పార్టీ అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. చంద్రబాబు విషయంలో గతంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు... సీబీఐ, ఈడీ ఆయనను అరెస్ట్ చేశాయి కదా.. అంటూ చంద్ర బాబుపై విమర్శనాత్మక వ్యాఖ్యలు చేశారు. అయితే, కల్యాణ్ బెనర్జీ వ్యాఖ్యలను సభలోనే ఉన్న బైరెడ్డి శబరి తీవ్రంగాతప్పుబట్టారు.తమ నాయకుడు చంద్ర బాబుపై టీఎంసీ ఎంపీ చేస్తున్న వ్యాఖ్యలు సరికాద ని ఖండించారు.కల్యాణ్ బెనర్జీవ్యాఖ్యలు లోక్ సభను తప్పుదోవపట్టించేలా ఉన్నాయని బైరెడ్డి శబరి విమ ర్శించారు. సీబీఐ, ఈడీ చంద్రబాబును అరెస్ట్ చేశా యి అంటూ తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండి పడ్డారు. అపారమైన విషయ పరిజ్ఞానం ఉన్న సీని యర్ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ ఇలా మాట్లాడడం బాధాకరమని పేర్కొన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసింది ఏపీ సీఐడీ అనే విషయాన్ని తృణమూల్ సభ్యుడు గుర్తించాలని చురక అంటించారు. అది కూడా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నంద్యాల పార్ల మెంటు స్థానంలోనే ఆయనను అరెస్ట్ చేశారని శబరి సభకు వివరించారు. అంతేకాదు, చంద్రబాబును కల్యాణ్ బెనర్జీ ఓ ఊతకర్రతో పోల్చుతున్నారని, చంద్రబాబు ఊతకర్ర కాదని, పదునెక్కిన ఖడ్గం అని స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధి, ఐటీ విప్లవం ఎవరి వల్ల సాకారం అయ్యాయో కల్యాణ్ బెనర్జీ ఓసారి చరిత్ర చూసుకోవాలని హితవు పలికారు.

# వైసీపీ పాలనలో పంచాయతీలు నిర్వీర్యం

- గ్రామాల నుంచి నిధులు మళ్లింపు తప్పితే పైసా ఇచ్చింది లేదు
- నిధులు, పథకాలు, రావాల్సిన వాటాలపై దృష్టి సారిస్తాం
- జల్ జీవన్ మిషన్ నిధులతో రాష్ట్రమంతటా తాగు నీరు అందిస్తాం
- కాలుష్యరహిత పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం
- మీడియాతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



కాకినాడ: గత ప్రభుత్వ పాలనలో పంచాయతీలన్నీ నిధుల లేమితో అల్లాడాయి.. పంచాయతీలకు రావాల్సిన నిధులు సక్రమంగా రాకపోవడం ఒక ఎత్తయితే, ధర్మంగా పంచాయతీలకు చెందాల్సిన వాటాలను సైతం గత ప్రభుత్వం ఇవ్వలేదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. గ్రామాల నుంచి నిధులు మళ్ళించారు తప్ప పైసా ఇచ్చింది లేదన్నారు. మరోపక్క పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధుల్ని కూడా దారి మళ్లించారు.. ఫలితంగా పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా అధికారులతో వివిధ శాఖలపై పవన్ కళ్యాణ్ సమీక్షలు జరిపారు. జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు సమీక్షలకు హాజరయ్యారు. సుమారు నాలుగు గంటల పాటు తన పరిధిలోని శాఖలపై పవన్ విడివిడిగా సమీక్షించారు. సమీక్ష అనంతరం మీడియాతో పవన్ మాట్లాడుతూ పంచాయతీలకు వివిధ శాఖల నుంచి రావాల్సిన వాటాలను కూడా గత ఐదేళ్లుగా ఇవ్వలేదని చెప్పారు. ఇసుక సీనరేజీ, గనుల సీనరేజీ, రిజిస్ట్రేషన్ వాటాలు, లేబర్ పన్నుల వాటా అలాగే ఇతర శాఖల నుంచి కూడా పంచాయతీలకు చట్టపరంగా రావాల్సిన ఏ నిధులు కూడా గత పాలనలో అందలేదన్నారు. పంచాయతీ రాజ్‌పై సమీక్షలు చేస్తున్నప్పుడు అధికారులు చెబుతున్న మాటలు వింటే పాలనపై గత ప్రభుత్వ నిర్లక్ష్యం చూసి వేదన కలుగుతుందన్నారు. దీనిపై క్యాబినెట్ హై లెవెల్ కమిటీ ఏర్పాటు చేసి, పంచాయతీలకు రావల్సిన నిధులపై దృష్టి పెడతామన్నారు. పంచాయతీలకు నిధులు అందకపోతే పనులు చేసేందుకు అవకాశం ఉండదు. కొన్ని పంచాయతీలు కార్యాలయ నిర్వహణ కూడా భారంగా మారిన పరిస్థితులు ఉన్నాయి. నిబంధనల ప్రకారం పంచాయతీలకు ఆయా పంచాయతీల్లోని జనాభాను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందించాలి. అలాగే వివిధ శాఖలు వారిగా వాటాలను స్థానిక పంచాయతీలకు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నిధులతోపాటు కేంద్రం నిధులు, సాధారణ నిధులు కలిసి పంచాయతీలను అభివృద్ధి పథంలో నడుపుతాయి. గత వైసీపీ పాలనలో పంచాయతీలకు ఏ వైపు నుంచి నిధులు రాలేదు. ఫలితంగా గ్రామాభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయింది. ప్రజల నుంచి ఎన్నికయిన వారికి కనీస అధికారాలను కూడా దూరం చేశారని పవన్ అన్నారు.

## ఒక్క తూర్పు గోదావరి నుంచే ఇసుకపై ఏటా రూ. వెయ్యి కోట్ల ఆదాయం

గోదావరి తీర ప్రాంతం ఎక్కువగా ఉండే తూర్పు గోదావరి జిల్లాలో ఇసుక అమ్మకం ద్వారానే ఏటా రూ.వెయ్యి కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు వస్తోంది. దీనిలో పంచాయతీలకు ఇసుక సీనరేజ్ వాటా ఇవ్వాలి.అదిఎక్కడా దక్కలేదు.రాష్ట్రంలో ఏ పంచాయతీకి కూడా రావాల్సిన వాటాలు అందలేదు. దీంతో మొత్తం వ్యవస్థ నాశనం అయ్యే పరిస్థితి వచ్చింది. అధికారులను దీనిపై పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేయమని ఇప్పటికే ఆదేశించాను. పంచాయతీలకు ఏశాఖ నుంచి ఏ తరహా వాటాలు అందాల్సి ఉంటుంది. వాటి వసూలు పక్కాగా జరగడానికి ఏం చేయాలి అన్న విషయాలపై నివేదిక ఇవ్వాలని కోరారు. మొదట పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఆర్థికంగానూ ముందుకు తీసుకెళ్లాలి. అప్పుడే గ్రామాల్లో అనుకున్న పనులు జరుగుతాయి. దీని కోసం కూటమి ప్రభుత్వం దృష్టి పెడుతుంది. పంచాయతీలకు న్యాయబద్ధంగా అందాల్సిన నిధులు,వాటాలు తీసుకువచ్చేలా చూస్తాం. వైసీపీ హయాంలో గ్రామాల నుంచి సహజ సంపదలు దోచుకున్నారు తప్పితే పంచాయతీలకు రూపాయి విదల్చలేదని పవన్ విమర్శించారు.

## జల్ జీవన్ మిషన్ నిధులతో అన్ని గ్రామాలకూ రక్షిత మంచి నీరు

గత ప్రభుత్వంలో కేంద్రం నుంచి వచ్చే జల్ జీవన్ మిషన్ నిధులకు మ్యాచింగ్‌గ్రాంట్లు ఇవ్వలేదు. ఫలితంగా నిధులు ఆగిపోయాయి. జల్ జీవన్ మిషన్ నిధులతో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ సురక్షిత మంచి నీరు అందించేందుకు అవసరం అయిన నిధులు ఉన్నాయి. నిధుల లభ్యత, మ్యాచింగ్ గ్రాంట్లకు ఎంత ఇవ్వాలి అనే విషయాలపై చర్చిస్తాం. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ రక్షిత తాగు నీరు అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. దీనిపై ఓ ప్రణాళికతో ముందడుగు వేస్తాం. సమీక్షలు చేస్తున్నపుడు జల్ జీవన్ మిషన్‌ను ఉపయోగించుకొని రాష్ట్రంలోని ప్రతి ఇంటికి రక్షిత మంచి నీరు అందించే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై మరింత దృష్టి పెడతామని పవన్ చెప్పారు.

## హోప్ ఐల్యాండ్... ఏకో టూరిజం పార్కుగా అభివృద్ధి

కాకినాడకు తలమానికంగా ఉన్న హోప్ ఐల్యాండ్‌ను ఏకోటూరిజం పార్కుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ఇక్కడ అరుదైన జంతుజాలం ఉంది. వాటికి హాని కలగకుండా హోప్ ఐల్యాండ్‌ను అభివృద్ధి చేస్తాం. పర్యాటకశాఖ సహాయంతో హోప్ ఐ ల్యాండ్‌ను అద్భుతమైన ప్రాంతంగా తీర్చి దిద్దుతాం. అలాగే కోరింగ ఏకో పార్కును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తయారు చేస్తాం. కాకినాడ స్మార్ట్ సిటీకి సంబంధించిన నిధులు, అభివృద్ధి పనులపై ఎంపీ ఉదయ్ శ్రీనివాస్.. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడతారు.కాకినాడను అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తాం. స్మార్ట్ సిటీ నిధులపై ఎప్పటికప్పుడు సమీక్ష చేసి పనులు పూర్తయ్యేలా చూస్తాం. ప్రపంచీకరణ కారణంగా వాతావరణంలో ఎప్పటికప్పుడు మార్పులు వస్తున్నాయి. వాతావరణంలో వచ్చే విపరీతమైన మార్పుల వల్ల ఏటా సముద్ర తీరం ముందుకు వస్తోంది. ఉప్పాడలో ఏటా 20అడుగుల మేర సముద్రం ముందుకు రావడం వాతావరణంలో కలుగుతున్న మార్పులకు సంకేతం. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరిశ్రమల కాలుష్యంపై పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించాం. వాతావరణంలో కర్బన ఉద్గారాలను తగ్గించే విధంగా చూడాలి. పరిశ్రమలు, కాలుష్యాన్ని తగ్గించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించి తగు విధమైన సూచనలు చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు జిల్లాలలో కాలుష్యం అధికంగా ఉందని ప్రాథమిక నివేదిక వచ్చింది. పర్యావరణ శాఖపై పూర్తి స్థాయి దృష్టి సారిస్తాం. కాలుష్యం తగ్గించే పరిశ్రమలను ప్రోత్సహిస్తామని పవన్ తెలిపారు.

## మడ అడవులను నాశనం చేసి ఇళ్ల పట్టాలు ఇచ్చారు

సముద్ర తీరాన్ని రక్షించే మడ అడవులను రక్షించుకోవడం అందరి బాధ్యత. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మడ అడవుల్ని నరికేసి అక్కడ ఇళ్ల పట్టాలు ఇచ్చారు. అలాగే హానికారకమైన మలేషియన్ బ్రీడ్ రకం కోనో కార్పస్ రకం మొక్కలను పచ్చదనం కోసం పెంచారు. వాటి తొలగింపుపై దృష్టి పెట్టి విడతల వారీగా తొలగిస్తాం. కాలుష్య నిబంధనలకు లోబడి పరిశ్రమలు ఎలా పనిచేయాలి? పర్యావరణ పరిరక్షణలో పరిశ్రమలను ఎలా భాగస్వాముల్ని చేయాలనే దానిపై దృష్టి పెడతాం. సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలో, అటవీ శాఖలో చాలా ఖాళీలు ఉన్నాయి. దీనిపై దృష్టి పెడతాం. ఎవరికీ అధిక పనిభారం ఉండకూడదన్నది నా అభిమతం. అయితే నిధులు, ఉద్యోగాల భర్తీని అనుసరించి వాటిని భర్తీ చేయడానికి ప్రయత్నిస్తాం. ముఖ్యంగా సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలో పిల్లలకు భవిష్యత్తు ఇన్నోవేషన్స్ గురించి ప్రత్యేకంగా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని చెప్పాం. భావి శాస్త్రవేత్తలను తయారు చేయాల్సిన అవసరం ఉంది. రాజమండ్రిలో ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నాం.అలాగే కోతకు గురయిన ఉప్పాడ తీర ప్రాంతం పరిశీలనకు రేపు వెళ్తాను. దీని కోసం ప్రత్యేకంగా నిపుణుల బృందం కూడా రానుంది. చెన్నై నుంచి ప్రత్యేక నిపుణులు రానున్నారని పవన్ చెప్పారు.

ఈ సమావేశంలో కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం నానాజీ, వరుపుల సత్యప్రభ, జ్యోతుల నెహ్రూ, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసుల్లో అసలైన దోషులను శిక్షిస్తాం

## రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరిక

- విశాఖ కేంద్ర కారాగారం సందర్శన
- జైలులో ఎనీ టైం క్లినిక్ ప్రారంభం



విశాఖపట్టణం: గంజాయి కేసుల్లో అసలైన దోషులకు శిక్ష తప్పదని, పూర్తిస్థాయి విదారణ జరిపి వారిపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. అమాయకులైన గిరిజనులు కేసుల్లో ఇరుక్కొని జైళ్లలో మగ్గుతున్నారని.. వారితో గంజాయి అక్రమరవాణా చేయించిన అసలైన దోషులు తప్పించుకొని తిరుగుతున్నారని అన్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో అధ్యయనంచేసి తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మంగళవారం విశాఖపట్టణం కేంద్ర కారాగారాన్ని ఆమె సందర్శించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. గంజాయి కేసుల్లో ఇరుక్కున్న రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. ఘటనలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ముందుగా ప్రాణిహిత బ్లాక్ లో ఏర్పాటు చేసిన ఎనీ టైం క్లినిక్ (ఏటీసీ)ని ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. దీని ద్వారా ఖైదీలు ఆరోగ్య పరీక్షలకు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి తప్పుతుందని, 17 రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. దీనితో పాటు ఖైదీల సౌకర్యార్థం జైలులో డిఅడిక్షన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తామని, దీనిపై న్యాయ నిపుణులతో సంప్రదిస్తామని చెప్పారు. మానసిక వైద్యుల సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.

జైలు సందర్శనలో భాగంగా శ్రామికవనంలో ఖైదీలు తయారు చేస్తున్న వివిధ వస్తులను పరిశీలించారు. ప్రింటింగ్ ప్రెస్, బుక్ బైండింగ్, చేనేత మగ్గం, శానిటైజర్, డెయిరీ యూనిట్, స్టీల్ యూనిట్, పెయింటింగ్ కేంద్రాలను తనిఖీచేశారు.అక్కడ తయారవుతున్న నోటు పుస్తకాలు, బైండింగ్ పుస్తకాలు, చేనేత వస్త్రాలు, కుర్చీలు, శానిటైజర్ కిట్లు, ఇతర వస్తువులను పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న ఖైదీలతో ఆమె మాట్లాడారు.

### గంజాయి కేసుల ఖైదీలతో మంత్రి మాటామంతీ

జైలు సందర్శనలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి గంజాయి కేసుల్లోని రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. ఘటనలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అతిచిన్న వయసులో అక్కడికి వచ్చిన ఓ యువకుడిని చూసిన ఆమె ఒకింత ఆశ్చర్యానికి గురై విచారం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కొంతమంది ఖైదీలు వారికున్న సమస్యలపై మంత్రికి మొరపెట్టుకున్నారు. సత్ప్రవర్తన కలిగిన కేటగిరీలో అవకాశం పొందినప్పటికీ ఉపశమనం కలగలేదని పలువురు మంత్రి దృష్టికి తీసుకురాగా.. దానికి గల కారణాలను అక్కడున్న అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్పందించిన ఆమె సుప్రీంకోర్టు నిబంధనల మేరకు న్యాయ నిపుణులతో చర్చించి చర్యలు తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### వసతులు కల్పించి పని చేయించుకుంటాం

జైలు సందర్శనం అనంతరం బయట మీడియాతో మంత్రి వివిధ అంశాలపై మాట్లాడారు. జైలు లోపల పరిశీలించిన అంశాలను వెల్లడించారు. అమాయకులైన గిరిజన యువత గంజాయి కేసుల్లో ఇరుక్కుంటున్నారని, దీనికి ఉపశమనం కల్పించే మార్గంపై ఆలోచిస్తామని చెప్పారు. ఖైదీల సమస్యలను పరిష్కరించేందుకు ఎలాగైతే ముందుకు వెళతామో, జైళ్లలో పని చేసే అధికారులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు కూడా అంతే ప్రత్యేకమైన దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. సివిల్ పోలీసులతో సమానంగా అన్ని రకాల వసతులు, హక్కులు కల్పించేందుకు అధ్యయనం చేసి చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులకు క్వార్టర్లు, వాహనాలు సమకూరుస్తామని తెలిపారు. కనీస వసతులు కూడా లేని పరిస్థితి అక్కడక్కడా కనిపిస్తోందని, పూర్తి స్థాయిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, అదే రీతిలో వారితో పని చేయిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం అమలుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే శ్రామిక వనంలో ఖైదీలు తయారు చేస్తున్న వస్తువులకు మంచి మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు.

జైలు సందర్శనలో ఆమె వెంట సూపరింటెండెంట్ కిశోర్ కుమార్, అదనపు సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సూపరింటెండెంట్లు రామచంద్రరావు, కమలాకర్ రావు, సివిల్ డీసీపీలు, ఇతర పోలీసు అధికారులు, డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్.వి.ఎస్. కుమార్, సివిల్ సర్జన్లు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### పాప ప్రక్షాళన!

[illegible]

## మాటకు మాట



[illegible]



[illegible]

ప్రజాస్వామ్యాన్ని

# పరిరక్షించేది ప్రజలే..!



[illegible]

నీరుకొండ ప్రసాద్

[illegible]

# సమస్యల పరిష్కార వేదిక..

# లోకేష్ 'ప్రజాదర్బార్'!



## రాష్ట్రం నలుమూలల నుంచి విన్నపాల వెల్లువ



అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు సమస్యలు పరిష్కారం కాక అనేక ఇబ్బందులు పడ్డ సామాన్య ప్రజలు ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో భరోసా కోరుకుంటున్నారు. అలాంటి వారి కోసం విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్'కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి అనూహ్యస్పందన లభి స్తోంది. 'ప్రజాదర్బార్'కు వచ్చేవారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు ఉండవల్లి నివాసంలో యువనేతను నేరుగా కలిసి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. ప్రతిఒక్కరి వినతులను స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేష్.. వారికి భరోసా ఇస్తున్నారు. ఆయా సమస్యల పై సిబ్బందికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేస్తున్నారు. దీంతో సామాన్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై వివిధ వర్గాల ప్రజలు తరలివచ్చి లోకేష్‌కు సమస్యలు విన్నవించుకున్నారు.

### ఉపాధ్యాయ బదిలీల్లో భారీ అవినీతి: లోకేష్

గత ప్రభుత్వంలో బదిలీ ఉత్తర్వులు పొంది, ఎన్నిక ల కోడ్ కారణంగా నిలిచిపోయిన ఉత్తర్వుల అమలుకు చర్యలు తీసుకోవాలని నారా లోకేష్‌ను పలువురు టీచర్లు కలిసి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో 117 జీవో కారణంగా దూర ప్రాంతాలకు బదిలీ అయి అనేక ఇబ్బందులు పడుతున్నామని యువనేత దృష్టికి తీసుకు వచ్చారు. ఏప్రిల్ 30న రిలీవై, మే 1న విధుల్లోకి చేరా ల్సి ఉండగా... ఎన్నికల కోడ్ కారణంగా ఉత్తర్వులు అమలు కాలేదని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ.. గత ప్రభుత్వంలో ఉపాధ్యా య బదిలీల్లో భారీ అవినీతి జరిగిందన్నారు. నిబంధన ల ప్రకారం ఉపాధ్యాయ బదిలీలు చేపడతామని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ బదిలీల అంశంలో తాను చెడ్డ పేరు తెచ్చుకోదల్చుకోలేదని స్పష్టం చేశారు.

### పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలి

తమ కుమార్తె దివ్యాంగ పెన్షన్‌ను ఎలాంటి కారణం లేకుండా గత ప్రభుత్వం తొలగించిందని, తిరిగి పునరుద్ధరించాలని మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లికి చెందిన వి.సుజాత విజ్ఞప్తి చేశారు. విద్యుత్ బిల్లు ఎక్కువ వచ్చిందనే కారణంతో గత ప్రభుత్వం తొలగించిన దివ్యాంగ పెన్షన్‌ను పునరుద్ధరించాలని ఉండవల్లికి చెందిన కె.ఇందిర కోరారు.భర్త లేని తనకు ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన బి.ధనలక్ష్మి విన్నవించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ భవన స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని తాడేపల్లి మండలం సీతానగరానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు కోరారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న తమ కుమారుడి వైద్యానికి ఆర్థికం సాయం అందించి ఆదుకోవాలని ఉండవల్లికి చెందిన రమేష్ విజ్ఞప్తి చేశారు. నిరుపేద అయిన తాను నర్సింగ్ చదివానని, తనకు స్టాఫ్‌నర్స్‌గా ఉద్యోగ అవకాశం కల్పించాలని ఉండవల్లికి చెందిన పూడి పద్మావతి కోరారు. బీటెక్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని తెనాలి మండలం, ఖాజీపేటకు చెందిన సుంకర శివ వెంకట హరీష్ విన్నవించారు. గుంటూరు జిల్లా ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులు తనకు మంజూరు చేసిన రుణాన్ని 15 నెల లుగా పెండింగ్‌లో పెట్టారని, కలెక్టర్ ద్వారా మంజూరు చేయించాలని మంగళగిరికి చెందిన బేతపూడి హైనీ విజ్ఞప్తి చేశారు. తాడేపల్లి ఐవోసీ ఎదురుగా ఉన్న ఇండ స్ట్రియల్ ఏరియాలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, మంచినీటి వసతి కల్పించాలని తాడేపల్లి ఎంఎస్ఎంఈ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కోరారు. ఆయా సమస్యల పరిష్కరానికి కృషిచేస్తానని లోకేష్ వారికి భరోసా ఇచ్చారు.















# ఆడపిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి

## డిప్యూటీ సీఎం పవన్ స్పష్టీకరణ

- 9 నెలల క్రితం అదృశ్యమైన యువతిని జమ్ములో గుర్తించారు
- ఈ కేసు ఛేదించిన పోలీసులకు అభినందనలు
- 30 వేల మంది యువతులు అదృశ్యమైనా గత ప్రభుత్వం పట్టించుకోలేదు
- తల్లితండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలి

కాకినాడ: తమ ప్రభుత్వం ఆడపిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కాకినాడ కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష అనంతరం ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఇటీవల తన కూతురు కిడ్నాప్‌నకు గురైందని ఓ మహిళ నాకు ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశాం. పోలీసులు అద్భుతంగా పనిచేసి జమ్మూకశ్మీర్‌లో ఆ అమ్మాయి ఆచూకీ గుర్తించారు. 9 నెలల క్రితం మిస్సయిన అమ్మాయి కేసును 48గంటల్లో ఛేదించారు. అక్కడి పోలీసుల సాయంతో వారిని విజయవాడ తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇటీవల పవన్ కల్యాణ్ గ్రీవెన్స్ సెల్ నిర్వహించగా, తన కూతురు 9 నెలలుగా కనిపించట్లేదని, పోలీసులు ఈ కేసును పట్టించుకోవడం లేదని.. భీమవరానికి చెందిన శివకుమారి అనే మహిళ విన్నవించుకుంది. విజయవాడలో చదువుతున్న తన కుమార్తెను ప్రేమ పేరుతో ట్రాప్ చేసి, కిడ్నాప్ చేశారని బాధితురాలు శివకుమారి తెలిపారు.



చాలా కాలం గడిచినా కుమార్తె జాడ తెలియడంలేదని వాపోయారు. విజయవాడలోని మాచవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పవన్‌కు ఆమె ఫిర్యాదు చేశారు. ఆమె బాధను చూసి పవన్ కల్యాణ్ తక్షణమే స్పందించారు. శివకుమారి వద్ద ఎఫ్ఐఆర్ కాపీని పరిశీలించారు. వెంటనే మాచవరం సీఐకి ఫోన్ చేసి మిస్సింగ్ కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసును సత్వరం ఛేదించాలని ఆదేశించారు. దీంతో విజయవాడ పోలీసులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. విజయవాడ రామవరప్పాడుకు చెందిన యువకుడితో సదరు యువతి జమ్మూలోఉన్నట్లు గుర్తించారు. ఇక్కడి నుంచి స్పెషల్ టీం వెళ్లి స్థానిక పోలీసుల సాయంతో ఆ ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. జమ్మూ నుంచి యువతి, యువకుడిని విజయవాడకు తీసుకొస్తున్నారు. పవన్ అలెర్ట్ చేయడంతో ఈ కేసును విజయవాడ పోలీసు కమిషనర్ స్వయంగా పర్యవేక్షించారు.యువతి ఎక్కడ ఉందో ట్రేస్ చేసి స్పెషల్ టీంను జమ్ముకు పంపించారు. ఈ కేసును పవన్ ప్రస్తావిస్తూ ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే ప్రభుత్వం తలచుకుంటే ఎలాంటి కేసునైనా పరిష్కరించగలదని నిరూపించడానికేనని పవన్ చెప్పారు.

### గత ప్రభుత్వం పట్టించుకోలేదు

గత ఐదేళ్లలో ఎంతమంది ఆడపిల్లలు అదృశ్యమైనా అప్పటి ప్రభుత్వంలో కదలికరాలేదు. ప్రస్తుత పాలనలో జరిగిన మార్పును ప్రజలుగమనించాలి. ఇదేరీతిలో మిగతా కేసులను కూడా తీవ్రంగా పరిగణించి అధికారులు చర్యలుతీసుకోవాలని పవన్‌కల్యాణ్ నిర్దేశించారు. ఈ వ్యవహారంలో ఎక్కడో ఒకచోట కదలిక మొదలైతే తప్ప ఇదితీవ్రరూపం దాల్చదనిఅన్నారు.రాష్ట్రంలో 30 వేల మంది అమ్మాయిల ఆచూకీలేదని, వారు ఎక్కడ ఉన్నారన్నది తెలుసుకోవాలని స్పష్టంచేశారు. రాష్ట్రంలో అదృశ్యమైన యువతుల ఆచూకీ కోసం స్పెషల్ కమిటీ ఏర్పాటుచేసే అంశాన్ని రాష్ట్రక్యాబినెట్ దృష్టికి తీసుకెళతానని వెల్లడించారు. పోలీసు అధికారులతో మాట్లాడి దీనిపై ఒకప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేయడంపై ఆలోచిస్తామని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్లఅప్రమత్తంగా ఉండాలని,ఇలాంటివిషయాల్లో పోలీసులు కూడా ఒక్కోసారి నిస్సహాయంగా మారిపోతుంటారని వివరించారు.అయితే,ఏపీ పోలీసులను మాత్రం ఈ విషయంలో అభినందించాలని, ఓ అమ్మాయి అదృశ్యమైన 9నెలల తర్వాత కూడా ఆచూకీ తెలుసుకోలిగారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసించారు.



శారదా పీఠం భూ కేటాయింపులు

## రద్దు చేయాలి

**- శ్రీనివాసానంద సరస్వతి డిమాండ్**

విశాఖపట్నం: విశాఖ శారదా పీఠానికి వైసీపీ ప్రభుత్వం కొత్తవలసలో కేటాయించిన 15 ఎకరాలకు పైగా భూ కేటాయింపులను రద్దు చేయాలని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి డిమాండ్ చేశారు. ఆయన నేతృత్వంలోని బృందం శారదా పీఠానికి భూమి కేటాయించిన కొండ ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించింది. జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్, హిందూ సంస్థల ప్రతినిధులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసానంద సరస్వతి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కొండను కారుచౌకగా శారదా పీఠానికి కట్టబెట్టిందని ఆరోపించారు. వాణిజ్య కార్యకలాపాల కోసం కోరినా అనుమతి ఇచ్చారు. పూర్తిగా వ్యాపార ధోరణితో ఇది జరగడం, కొండ వినియోగానికి అనుమతించడం దారుణం. కూటమి ప్రభుత్వం ఆ అనుమతులు రద్దు చేయాలి. చారిత్రక ఆనవాలుగా ఉండేకొండను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. పీతల మూర్తి యాదవ్ మాట్లాడుతూ శారదా పీఠానికి భూ కేటాయింపులు రద్దు చేయాలని కోరారు. గత ఐదేళ్లు వైసీపీ క్యాంపు కార్యా లయంలా శారదా పీఠం పనిచేసేది. కొత్తవలసలో విలువైన కొండను కేటాయించడం దారుణం. వేదపాఠశాల పెడతామని భూమి కేటాయింపజేసుకుని స్థిరాస్తి వ్యాపారానికి అనుమతి ఇవ్వాలని దరఖాస్తు చేయడం హేయం. చారిత్రక ఆధారాలను కూటమి ప్రభుత్వం కాపాడుతుంది. శారదా పీఠానికి 2019కి ముందున్న ఆస్తులు ఎంత? ఇప్పుడు బినామీల పేరిట ఉన్న ఉన్న ఆస్తులెంత అనే లెక్కలు తేల్చాలని డిమాండ్ చేశారు.

# చరిత్రలో నిలిచేలా పింఛన్ల పంపిణీ

- 18 రోజుల్లోనే పింఛన్లు పెంచి మాట నిలబెట్టుకున్న చంద్రన్న
- పెంచిన పింఛన్, బకాయిలతో రూ. 7000 ఇంటివద్దకే ఇవ్వడం గొప్ప విషయం
- చంద్రబాబు మార్క్ చూపేలా 1నే ఉద్యోగులకు జీతాలు
- నాయకుడికి, నేరస్థుడికి తేడా గమనిస్తున్న ప్రజలు
- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా పరిగెడుతుంది
- మాజీమంత్రి జవహర్ ఉద్ఘాటన



అమరావతి(చైతన్యరథం): అధికారంలోకి వచ్చిన 18 రోజుల్లోనే ఇచ్చిన హామీని అమలు చేసి, దేశ చరిత్రలో నిలిచిపోయేలా పింఛన్ల పండుగకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వంపైనా, ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థతపైనా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని మాజీ మంత్రి కేఎస్ జవహర్ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతం లో జగన్‌రెడ్డికి రూ.1000పెంచడానికి ఐదేళ్లు పడితే... చంద్రబాబు అధికారం చేపట్టిన 18 రోజుల్లోనే పెంచిన వెయ్యితో పాటు ఇస్తానన్న బకాయిలతో ఇంటివద్దకే రూ.7000 తెచ్చి ఇచ్చి పండుటాకుల జీవితాల్లో పండు

గ తెచ్చారన్నారు. ఎన్నికల సందర్భంగా నాడు వాలంటీర్లను ఎన్నికల సంఘం పక్కన బెడితే, సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటివద్దనే పింఛన్ ఇచ్చే వీలున్నా జగన్‌రెడ్డి ప్రభుత్వం ఆ విధంగా ఇవ్వకుండా కుట్రపూరితంగా లబ్ధిదారులైన వృద్ధులను ఎండల్లో తిప్పి 60 మంది ప్రాణాలు తీశాడని మండి పడ్డారు. ఆ శాపమే జగన్‌రెడ్డిని వెంటాడిందని పేర్కొన్నారు. ఎండలో వృద్ధులను తిప్పి వారి మరణానికి కారణమైన జగన్‌రెడ్డి తక్షణమే వృద్ధులకు క్షమాపణ చెప్పాలి. ఎన్నికల లబ్ధికోసం జగన్‌రెడ్డి శవరాజకీయాలు చేశాడు. గతంలో ఒక్క ఛాన్స్ అంటే జనం, ఉద్యోగస్తులు మోసపోయి అధికారం ఇచ్చారన్నారు. అధికారం ఇచ్చిన జనానికే జగన్‌రెడ్డి వాత పెడితే వారు మళ్లీ చంద్రన్న పాలనను కోరుకుని అఖండ మెజార్టీని అందించారని జవహర్ తెలియజేశారు.

### తొలిరోజునే 95.5 శాతం పింఛన్లు పంపిణీ

రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ ఒక పండుగ వాతావరణంలా జరిగింది. వాలంటీర్లు లేకుంటే పింఛన్‌లు ఇవ్వలేనని చెప్పిన అసమర్థుడు జగన్ రెడ్డి. నేడు సచివాలయాల ఉద్యోగులు, ఇతర ఉద్యోగులతో ఒక్క రోజే 95.5 శాతం పింఛన్లు పంపిణీ చేశాం. పింఛన్ల పంపిణీ పెంపు చారిత్రాత్మకమైన విషయం. రౌతు కొద్దీ గుర్రం అన్నట్లు రాష్ట్రంలో పాలనను చంద్రబాబు గాడిలో పెట్టి సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు. పింఛన్ దారులకు నేడు చంద్రబాబు దేవుడిలా ఉన్నారు. పేదల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్ అందించిన ఆపద్బాంధవుడు చంద్రబాబు. దేశ చరిత్రలోనే మొదటిసారిగా అన్న ఎన్టీఆర్ ఉమ్మడి రాష్ట్రంలో పింఛన్ విధానం తీసుకు వస్తే, దాన్ని చంద్రబాబు పెంచి పేదలకు భరోసా కల్పించారు. పింఛన్ పెరుగుదలలో మిగిలిన ముఖ్యమంత్రులందరూ కలిసి కేవలం రూ.1200 వరకు మాత్రమే పెంచితే..చంద్రన్న ఒక్కడే రూ.2,845 పెంచారని జవహర్ చెప్పారు.

### బరువు కాదు, బాధ్యత

వృద్ధులు, పేదలు, వితంతువులు, వికలాంగులు ప్రభుత్వానికి బరువు కాదని, బాధ్యత అని చంద్రబాబు నిరూపించారు. పెంచిన పింఛన్‌ను బకాయిలతో కలిపి నేరుగా ఇంటికే రూ.7000 తెచ్చి ఇవ్వడం హర్షణీయం. ఆసరాకోసం, భరోసా కోసం ఎవరైతే ఎదురు చూస్తున్నారో వారికి పండుగరోజులా పింఛన్ల పంపిణీ జరిగింది. గత ఎన్నికలకు ముందు పింఛన్ రూ.3000లకు పెంచుతానని చెప్పి, అధికారంలోకి వచ్చాక జగన్‌రెడ్డి మోసం చేశాడు. రూ.250 చొప్పున పెంచుకుంటూ రూ.1000 పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నాడు. పింఛన్ లబ్ధిదారుల శాపంతోనే జగన్‌రెడ్డి 11సీట్లకు పడిపోయాడు. చంద్రబాబు గతంలో ఎన్నడూ లేనంత ఫిట్‌మెంట్ ఇచ్చి ఉద్యోగులకు తోడుగా ఉన్నా..ఒక్క ఛాన్స్ అంటే నమ్మి మోసపోయిన ఉద్యోగులు జగన్‌రెడ్డికి ఓట్లు వేసి వాత పెట్టించుకుని అనుభవించారు.ఇతర ప్రయోజనాలు సరే..ఒకటో తేదీన జీతాలు పడితే చాలనే స్థితికి జగన్‌పాలనలో ఉద్యోగులు పరిస్థితి వచ్చింది. 20వ తేదీ వచ్చినా జీతాలు ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బంది పెట్టాడు.

### రాష్ట్రానికి మంచిరోజులు

1వ తేదీనే జీతాలు ఇస్తారనే బ్రాండ్ చంద్రబాబుకు ఉంది. ఆ విధంగానే 1నే జీతాలు చెల్లిస్తాం, మరోవైపు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా 1వ తారీఖునే జీతాలు ఇచ్చేందుకు ప్రయత్నించడం ఈ రాష్ట్రానికి మంచి రోజులు రాబోతున్నాయనేందుకు సంకేతం.కూటమి ప్రభుత్వంలో ఉపాధి అవకాశాలు మెరుగుబడబోతున్నాయి. పరిశ్రమలకు అనువుగా ఉండే పరిస్థితి రాబోతుంది. అమరావతి రాజధానితో సంపద సృష్టించి ఏవిధంగా సంక్షేమానికి పంచాలో చంద్రబాబుకు తెలుసు.ఒకనేరస్తుడికి ఒక నాయకుడికి అప్పుడే తేడా కనిపిస్తుంది. 2019 ముందు అందరూ జగన్‌రెడ్డి సీఎం అయితే బాగుండు అనుకున్నారు. ఆయన పాలన చూశాక చంద్రబాబు పాలనను కోరుకున్నారు. చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు ప్రజలు ఒకే విధంగా తీర్పు ఇచ్చిన చరిత్ర ఏనాడు లేదు.

### అన్ని హామీలు అమలుచేస్తాం

వ్యవసాయరంగం, పారిశ్రామిక రంగంతోపాటు పోలవరం నిర్మాణాన్ని కూడా చంద్రబాబు గాడిలో పెట్టబోతున్నారు. అన్ని రంగాలను గాడిలో పెట్టడం చంద్రబాబుకే సాధ్యం. జగన్ మోహన్ రెడ్డిని ప్రజలు ఇక నమ్మబోరు. జగన్‌రెడ్డిని నమ్మి నష్టపోయిన వారు చాలా ఎక్కువ మంది ఉన్నారు.అందరి కన్నా భావితరం ఎక్కువగా నష్టపోయింది. రాబోయే రోజుల్లో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా పరిగెత్తుతుంది. మిగిలిన హామీలు కూడా ఒక్కొక్కటిగా అమలవుతాయి. 18 రోజుల్లో పింఛన్ హామీని అమలు చేసిన చంద్రబాబును అభినందిస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి ఉందని జవహర్ స్పష్టం చేశారు.

# ఓట్లు వేసిన ప్రజల్ని.. జెండా మోసిన కార్యకర్తల్ని మర్చిపోం

- పేరూరు ప్రాజెక్టుకు నీరిచ్చి మాట నిలబెట్టుకుంటాం
- తగరకుంట విజయోత్సవంలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- ఎవరికీ అన్యాయం జరగనివ్వం.. ఎంపీ పార్థసారథి



**రాప్తాడు (చైతన్యరథం):** మాపై నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలను, జెండా మోసిన కార్యకర్తలను ఎప్పటికీ మరువమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఎన్నికల్లో భారీ విజయం నేపథ్యంలో కనగానపల్లి మండలం తగరకుంటలో భారీ విజయోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి కురుబ సవిత, ఎంపీ పార్థసారథిలు పాల్గొన్నారు. వందలాది మంది కార్యకర్తలు, నాయకుల మధ్య ఊరేగింపు సాగింది. డప్పులు, ఈలలు, కేకలు, పూల వర్షం కురిపిస్తూ కార్యకర్తలు అభిమానం చాటుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు రాప్తాడు నియోజకవర్గంలో జరిగిన పరిణామాల గురించి మాట్లాడారు...

**పేరూరు ప్రాజెక్టుకు నీరు ఇస్తాం.. పరిటాల సునీత**

ఐదేళ్లుగా రాప్తాడు నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని.. ఆ రాక్షస పాలనకు స్వస్తి పలికారని సునీత అన్నారు. ప్రజలు ఇంత భారీ మెజార్టీ ఇవ్వడం ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. ఈ ప్రాంతానికి సాగునీరు ఇస్తామని చెప్పామని.. దానిని ఎప్పటికీ మరువమన్నారు. ముఖ్యంగా పేరూరు ప్రాజెక్టుకు గతంలో 804కోట్ల రూపాయల నిధులు తీసుకొస్తే.. ఒక అసమర్థ ఎమ్మెల్యే వలన పనులు ముందుకు సాగలేదన్నారు. కనీసం రైతులకు పరిహారం కూడా ఇవ్వలేదన్నారు. అందుకే భూములిచ్చిన ప్రతి రైతుకు పరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు మొదలు పెడతామని... పేరూరు ప్రాజెక్టుకు నీరు ఇచ్చితీరుతామన్నారు. ఇప్పటికే మన ప్రభుత్వం వచ్చిన తరువాత 4వేల రూపాయల పింఛన్ ఇచ్చామని.. కచ్చితంగా మిగిలిన హామీలు కూడా విడుతల వారిగా అమలు చేస్తామన్నారు. ఈ ప్రాంతానికి ఫ్యాక్షన్ వద్దని.. అభివృద్ధి వైపే అందరు దృష్టి పెడుతామన్నారు. పరిటాల శ్రీరామ్ కచ్చితంగా మీకు అండగా ఉంటారని.. ఏ కష్టం వచ్చిన మీరు చెప్పుకోవచ్చన్నారు. ధర్మవరం, రాప్తాడులో ఇద్దరు ఎమ్మెల్యేల్ని పరిటాల శ్రీరామ్ గెలిపించారని.. అదే సమయంలో ముగ్గరు మాజీ ఎమ్మెల్యేల్ని ఇంటికి పంపించారన్నారు.

**జెండా మోసిన కార్యకర్తకు న్యాయం చేస్తాం.. పరిటాల శ్రీరామ్**

తగరకుంట ప్రజలు చరిత్రలో నిలిచిపోయే విధంగా మెజార్టీ ఇచ్చారని.. ఇక్కడ ఓట్లు వేసిన ప్రజల్ని.. జెండా మోసిన కార్యకర్తను మరువమని ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఐదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు పడిన ప్రజలు.. అందరికీ గుర్తుండిపోయే విజయాన్ని ఇచ్చారని అన్నారు. పార్టీ కోసం ఎంతో మంది కష్టపడ్డారని.. వారందరికీ న్యాయం చేస్తామని అన్నారు. చిన్న చిన్న స్పర్థలను పక్కన పెట్టి... మీకు ఏ అవసరం ఉన్న మాతో సంప్రదించవచ్చన్నారు. ప్రజల్లో కసి రేపడానికి ప్రకాష్ రెడ్డి మాటలే కారణమన్నారు. నేను ఓడిపోతే మీసం తీయించుకుంటానన్న ప్రకాష్ రెడ్డి మాటలే ఇంత పని చేశాయన్నారు. ఆయన కచ్చితంగా మీసం తీయించుకుంటారని.. దాని గురించి మనం మాట్లాడి సమయం వృథా చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇక్కడి ప్రజలకు ఇచ్చిన హామీలు, అభివృద్ధిపైనే దృష్టి పెడుదామని శ్రీరామ్ అన్నారు....

**రాప్తాడు ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది పరిటాల కుటుంబమే.. మంత్రి సవిత**

గతంలో మా తండ్రి మంత్రిగా ఉన్నప్పుడు ఈప్రాంతంలో అభివృద్ధి కనిపించిందని.. ఆ తర్వాత పరిటాల రవి, పరిటాల సునీతలే ఇక్కడ అభివృద్ధి చేశారని మంత్రి సవిత అన్నారు. ఐదేళ్ల పాటు ప్రకాష్ రెడ్డి అరాచక పాలన ఇక్కడ సాగిందని.. అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. జగన్ రెడ్డి దోచుకునే పనిలో ఉంటే.. ప్రకాష్ రెడ్డి సెటిల్మెంట్లకు పరిమితమయ్యారన్నారు. ఈ రాక్షస పాలన పోయిన తర్వాత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారని.. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు హామీలు కూడా నెరవేరుస్తున్నారన్నారు. నేను మంత్రి అయ్యాక పరిటాల సునీత విద్యార్థులకు బీసీ గురుకుల పాఠశాలల్లో సీట్లు పెంచమని అడిగారని.. అదే ఆమెకు పిల్లల చదువుల పై ఉన్న శ్రద్ధ అన్నారు. కచ్చితంగా వచ్చే ఏడాది నుంచి సీట్లు పెంచుతామని.. ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతుగా సహకరిస్తామన్నారు...

**అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబును అవమానించారు.. ఎంపీ పార్థసారథి**

రాష్ట్ర ప్రజలు దేన్ని అంత తేలిగ్గా మర్చిపోరని.. అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబును అవమానించారని.. అందుకే ఆ అసెంబ్లీలో వారికి 11సీట్లు మాత్రమే మిగిల్చారని ఎంపీ పార్థసారథి అన్నారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని.. దీనిని సరిచేయాల్సిన బాధ్యత చంద్రబాబు తీసుకున్నారన్నారు. ఇప్పటికే సంక్షేమ పథకాల అమలు ప్రారంబమైందన్నారు. మరోవైపు ఈ రాక్షస పాలనలో ఎన్నో దెబ్బల్ని తట్టుకుని జెండా మోసిన కార్యకర్తల్ని ఎప్పటికీ మర్చిపోమన్నారు. వారికి తగిన విధంగా న్యాయం చేస్తామని.. దీనికి అందరం కట్టుబడి ఉంటామన్నారు..

# మెట్ట ప్రాంత రైతులను ఆదుకోవాలి

- ఉపముఖ్యమంత్రిని కోరిన జగ్గంపేట టీడీపీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట (చైతన్యరథం):** కాకినాడ కలెక్టరేట్‌లో కాకినాడ జిల్లా శాసనసభ్యులు ఉన్నతస్థాయి అధికారులతో జిల్లాలో సమస్యలపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియోజకవర్గంలో ఇరిగేషన్ సమస్యల పైన, ముఖ్యంగా తాళ్లూరు లిఫ్ట్ మరమ్మతులు పూర్తిస్థాయిలో చేసి మెట్ట ప్రాంత రైతులను ఆదుకోవాలని నియోజవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్లన్నీ పూర్తి చేయించాలని ఎమ్మెల్యే నెహ్రూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కోరారు. ఏలేరు ఆధునీకరణపై ఇరువురు చర్చించుకున్నారు. నియోజవర్గంలో అనేక సమస్యలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు జిల్లా కలెక్టర్ షకీల్ సన్మోహన్ దృష్టికి తీసుకెళ్లారు.

# కావలి ప్రమాద ఘటన దురదృష్టకరం

- బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్



**నెల్లూరు (చైతన్యరథం):** కావలి సమీపంలో జరిగిన స్కూల్ బస్ ప్రమాద ఘటనపై నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో క్లీనర్ మృతి చెందడం అత్యంత బాధాకరం, దురదృష్టకరమని అన్నారు. ప్రమాదంలో చిన్నారులకు గాయాలు కావడం మాటలకందని విషాదానికి గురిచేసిందని అన్నారు. మృతుడి కుటుంబాన్ని, ప్రమాద బాధితులను ప్రభుత్వం తప్పకుండా అన్ని విధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. గాయాలపాలైన చిన్నారులకు ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు.

# మంత్రి నారాయణను సత్కరించిన బుద్ధా వెంకన్న

- పట్టణాల్లో మౌలిక వసతుల కల్పన చేపట్టాలని వినతి



**విజయవాడ (చైతన్యరథం):** ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణను ఆయన నివాసంలో ఉత్తరాంధ్ర టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దావెంకన్న మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం కాసేపు మంత్రి నారాయణతో బుద్దా వెంకన్న ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపు, భవిష్యత్తులో పార్టీ పటిష్టతకు చేపట్టాల్సిన అంశాలపై ప్రధానంగా ఈ భేటీలో చర్చించారు. అనంతరం బుద్దావెంకన్న మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా నగరపాలక సంస్థల పరిస్థితి గత ఐదేళ్లలో దారుణంగా మారిందని, వివిధ జిల్లాల్లో కార్పొరేషన్ నిధులు దుర్వినియోగం అయ్యాయని మండిపడ్డారు. నగరాల్లో సీజనల్ వ్యాధుల వ్యాప్తి, డయేరియా అదుపు చేయడం, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతులపై వైసీపీ ప్రభుత్వం దృష్టిపెట్టకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో పాటు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా నారాయణ బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందని, తన అనుభవంతో రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం ఖాయమని బుద్ధా వెంకన్న అన్నారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంపై మంత్రి నారాయణకు స్పష్టమైన అవగాహన ఉందని, వీలైనంత త్వరగా అమరావతి నిర్మాణం మొదటి దశ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని వెంకన్న ఆకాంక్షించారు.

# ఆగిపోయిన పనులన్నీ పూర్తి చేయండి



- గత పాలనలోని నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తామంటే కుదరదు
- ముస్లిం, మైనార్టీల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు సమీక్ష

**నరసరావుపేట (చైతన్యరథం):** నియోజకవర్గంలో నిలిచిపోయిన ముస్లిం మైనార్టీలకు చెందిన అభివృద్ధి పనులన్నింటిని కూడా తక్షణమే పున:ప్రారంభించి పూర్తి చేయాలని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు కోరారు. నరసరావుపేట మునిసిపల్ గెస్ట్ హౌస్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు, పంచాయతీరాజ్ సిబ్బంది, విద్య, వక్ఫ్ బోర్డు, ఉర్దూ అకాడమీ ఏపీఈడబ్ల్యూఐడీసీ అధికారులతో సమీక్షించారు. జగన్‌రెడ్డి పాలనలో చూపించినట్లుగానే నిర్లక్ష్యం చూపిస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం మైనార్టీల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, వాటిని జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక నిలిపేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. త్వరలో ఆయా పనులన్నింటినీ పూర్తి చేయాలని అధకారుల్ని ఆదేశించారు. ప్రజల కోసం పని చేయాలనే లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలకు మేలు జరిగే పథకాలను నీరుగారుస్తానంటే చూస్తూ ఊరుకోనన్నారు. అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వానికి అత్యంత కీలకమన్నారు. అన్ని రకాల పనుల్ని వీలైనంత త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని ఎమ్మెల్యే చదలవాడ అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మునిసిపల్ కమిషనర్,మాజీ మునిసిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్త,కపిలవాయి విజయ్ కుమార్,మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ మీరవాలి,మైనార్టీ నాయకులు,టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.





# ప్లాస్టిక్ తో ప్రమాదమే !



పాలు, పెరుగు, అరటిపళ్లు, కూరలు... ఏవైతేనేం ప్లాస్టిక్ కవర్లో ఇంటికి రావాల్సిందే. ఇది అనాదిగా వున్న అలవాటు. ఎంతకాదన్నా ఒకసారి ఉపయోగించి పారేసే కవర్లే అయినా, వాటి వల్ల ఎంతో వుపయోగం వుంది, వీటిని పూర్తిగా నిషేధిస్తే ఎలా అని గృహిణులు ప్రశ్నిస్తున్నారు. కానీ దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ ఈ ప్లాస్టిక్ కవర్లతో పర్యావరణానికి విపత్తు సంభవి స్తోందన్న హెచ్చరికలు చాలా కాలంనుంచే వినపడు తున్నాయి. ప్లాస్టిక్ వాడకాన్ని క్రమేపీ తగ్గించుకోవడం లోకానికి శ్రేయస్కరం అని ఇప్పటికే పర్యావరణ నిపుణులు గొంతు చించుకుంటున్నారు. వీటివల్ల కాలవలు, నదులే కాదు, ఏకంగా సముద్రాలూ పాడవుతున్నాయని గోడు పెడుతున్నారు.



## నిత్యజీవితంలో భాగమా..?

ప్లాస్టిక్ ...మన నిత్య జీవితంలో భాగమైపోయింది. బకెట్లు, డబ్బాలు, సంచులు... ఇలా ఇంట్లో ఏ మూల చూసినా కచ్చితంగా ఏదో ఒక రూపంలో ప్లాస్టిక్ కనిపిస్తూనే ఉంటుంది. అయితే ప్లాస్టిక్ వస్తువుల కన్నా ప్లాస్టిక్ సంచుల వాడకమే ప్రమాదం. పలుచగా ఉండే ఈ ప్లాస్టిక్ సంచులను అతిగా వాడి, ఎక్కడ పడితే అక్కడ పడేయడం, వీటిని రీసైకిల్ చేసే అవకాశం లేకపోవడం వల్ల భవిష్యత్తులో పెను ప్రమాదమే ఎదురవుతుందని పర్యావరణ హితులు భయపడు తున్నారు. ప్లాస్టిక్ అనే పదం ప్లాస్టికో అనే గ్రీకుపదం నుంచి పుట్టింది. దీనిని మొదటిసారి అలెగ్జాండర్ పార్క్స్ అనే బ్రిటిష్ శాస్త్రవేత్త తయారు చేశాడు. దీనిని క్రూడ్ అయిల్ తో తయారు చేస్తారు. అంటే ముడి చమురు అన్నమాట. దీనిని సుమారు 400 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వరకు బాగా వేడి చేస్తారు. అందులో దొరికే 'నాఫ్తా' అనే పదార్థాన్ని తిరిగి 800 డిగ్రీల వరకు వేడి చేసి, తరవాత మళ్లీ 200 డిగ్రీల ఉష్ణోగ్రతకు చల్లారుస్తారు. ఇలా చేసినప్పుడు శక్తిమంతమైన 'పాలిమర్స్' అనే అణుగొలుసులు ఏర్పడతాయి. ఈ పాలిమర్లకు వివిధ రసాయనాలను కలపడం ద్వారా 'ప్లాస్టిక్ పదార్థాలు' తయారవుతాయి. ప్రపంచ వ్యాప్తంగా సుమారు వంద మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుంది. ప్రాథమికంగా ప్లాస్టిక్ హానికరమైనది కాదు. కానీ ప్లాస్టిక్ సంచుల తయారీ విషయానికి వచ్చేసరికి మాత్రం ప్రమాదకరమైన రసాయనరంగులు, ప్లాస్టిసైజర్లు కలుపుతున్నారు.

## ప్రాణకోటి ముప్పు..

రసాయన రంగుల్లో ఆరోగ్యానికి హాని చేసే కాడ్మియం, సీసం వంటివి ఉన్నాయి. ఇవి భూమి లో కలిసిపోవు. సరికదా భూసారాన్ని కూడా నాశనం చేస్తాయి. వాటిని తిని జంతువులు అనారోగ్యాల బారిన పడుతున్నాయి. ప్రతి ఏడాది రెండు మిలియన్ల పక్షులు, సముద్ర జీవులు కేవలం ప్లాస్టిక్ సంచుల వల్లే చనిపోతున్నాయి. అందుకే ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నిషేదించడం మంచిది. వాటి స్థానంలో జనపనార సంచుల వాడకాన్ని పెంచాలి. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే కాలుష్యాన్ని అరికట్టడానికి దేశం ఒక నిర్ణయాత్మక చర్య తీసుకుంది. 2022 జూలై 1 నుంచి దేశవ్యాప్తం గా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకం, వినియో గాన్ని భారతదేశం నిషేధించింది. ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల రహిత దినోత్సవాన్ని జూలై 3వ తేదిన జరుపుకుంటున్నారు.



## ప్రత్యామ్నాయ పద్ధతులు..

బ్రిటన్, జపాన్లలో 'స్పడ్ వేర్' గా పిలిచే బంగాళాదుంపలతో చేసిన సంచుల్ని వాడుతున్నారు. ఇది ప్లాస్టిక్ కంటే చాలా తక్కువ ధరకే వస్తుంది. బంగాళదుంప నుండి తయారుచేసే స్టార్చ్‌కు బయో పాలిమర్ ప్లాస్టిక్ లక్షణాలు ఉంటాయి. దీనికి భూమిలో కరిగిపోయే గుణం చాలా ఎక్కువ. కనుక హానికారకం కాదు. కావాలనుకుంటే రీసైక్లింగ్ పద్ధతిలో కొత్త వస్తువులు తయారుచేసుకోవచ్చు. అయితే హఠాత్తుగా నిర్ణయం తీసుకుంటే కష్టమని కేంద్రం కొంత సమయం తీసుకున్నా గట్టి నిర్ణయానికి వచ్చింది. ప్లాస్టిక్ నిషేధాన్ని తూచ తప్పక అమలుచేస్తామని కేంద్రం ప్రకటించింది. అంతేకాదు నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల అక్రమ తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకం, వినియోగాన్ని తనిఖీ చేయడానికి జాతీయ, రాష్ట్ర స్థాయి కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేసింది. భాగస్వాములందరి ద్వారా సమర్థవంతమైన నిమగ్నత, సంఘటిత చర్యల ద్వారా మాత్రమే నిషేధాన్ని విజయవంతం చేయడం సాధ్యపడుతుంది.






## ప్లాస్టిక్ డబ్బాలు వాడుతున్నారా? జాగ్రత్త

ప్రస్తుతం ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ వినియోగం బాగా పెరిగిపోయింది. తక్కువ ధరలో, ఆకర్షణీయమైన రంగుల్లో, కావలసిన సైజులలో లభించడమే దీనికి కారణం. అయితే ప్లాస్టిక్ బాక్సులు ఎంత నాణ్యమైనవి అయినా వాటిని ఎక్కువగా ఉపయోగిస్తే ముప్పు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిలో నిల్వ చేసిన పదార్థాలు తింటే మధుమేహం, ఊబకాయం, థైరాయిడ్, క్యాన్సర్ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. వేడివేడిగా వండిన పదార్థాలను ప్లాస్టిక్ డబ్బాల్లో పెట్టడం ప్రమాదకరం, వేడి వస్తువులను ప్లాస్టిక్ డబ్బాల్లో వేసేటప్పుడు డబ్బాల తయారీలో వాడే ప్రమాదకర రసాయనాలు వేడికి రియాక్ట్ అయ్యి ఆహార పదార్థాలతో కలుస్తాయి. ఇవి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. మైక్రోవేవ్‌ల్లో పదార్థాలను హీట్ చేసేందుకు ప్లాస్టిక్ గిన్నెలను వాడటం కూడా డేంజరే. వీటి గురించి పూర్తిగా తెలుసుకున్నాకే ఉపయోగించండి. తక్కువ ధరకు లభించే ప్లాస్టిక్ డబ్బాలను రీయూజ్‌డ్ ప్లాస్టిక్‌తో తయారు చేస్తారు. వీటి ప్రాసెస్ కోసం ఎక్కువ రసాయనాలు వాడతారు. వీటిలో వేడివేడి ఆహార పదార్థాలు ఉంచితే ఆరోగ్యానికి ముప్పు తప్పదు. ప్లాస్టిక్ డబ్బాలకు బదులుగా స్టీలు, గాజు డబ్బాలు, గిన్నెలు, బాక్సులను వాడటం ఉత్తమం..

# తొక్కిసలాటలో 117 మంది దుర్మరణం

## - ఆధ్యాత్మిక కార్యక్రమంలో విషాదం



**హాత్రస్:** ఉత్తర్‌ప్రదేశ్ లోని హాత్రస్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. మంగళవారం ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారీ తొక్కిసలాటలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాదాపు 117 మంది ప్రాణాలు కోల్పోయారు. రతిభాన్‌పుర్‌లో ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. వారిలో మహిళలు చిన్నారులు ఉన్నారు. వెంటనే వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ దుర్ఘటనపై హాత్రస్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశీష్ కుమార్ మాట్లాడుతూ... " జిల్లా అధికార యంత్రాంగం ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేస్తోంది. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నాం. 117 మంది వరకు మృతిచెందినట్లు వైద్యులు చెబుతున్నారు.

ఇది ఓ ప్రైవేటు కార్యక్రమం. సబ్ డివిజినల్ మెజిస్ట్రేట్ అనుమతి ఇచ్చారు. అధికారులే భద్రతా ఏర్పాట్లు చేశారు. కానీ, మిగతా ఏర్పాట్లను నిర్వాహకులే చేసుకున్నారు. క్షతగాత్రులు, మృతుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలపైనే దృష్టిసారించాం" అని తెలిపారు. దీనికి తోడు ఏటా జిల్లాకు చెందిన 21మంది మృతి చెందినట్లు అక్కడి అధికారులు ధ్రువీకరించారు. "ఇప్పటివరకు పలు మృతదేహాలను పోస్టుమార్టం కోసం తీసుకువచ్చారు. గాయపడినవారికి చికిత్స అందుతోంది. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడవుతాయి" అని ఇటా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉమేశ్ త్రిపాఠి మీడియాకు వెల్లడించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ విషాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే ఘటనా స్థలం వద్దకు వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనాలని అధికారులను ఆదేశించారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి...**

హాత్రస్ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తదితరులు విచారం వ్యక్తం చేశారు.

ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ తొక్కిసలాట లో పెద్ద సంఖ్యలో భక్తులు మరణించిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఆమె తెలిపారు. **- రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము**

"హాత్రస్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మృతి చెందినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు యూపీ ప్రభుత్వంతో నిరంతరం టచ్‌లో ఉన్నారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సభ ద్వారా హామీ ఇస్తున్నా" **- ప్రధాని నరేంద్ర మోదీ**

ఉత్తర్‌ప్రదేశ్ ఘటన బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా..

**- అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి**

హాత్రస్ ఘటనలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. స్థానిక యంత్రాంగం అన్ని విధాలుగా సాయాన్ని అందిస్తోంది. **- రాజ్‌నాథ్ సింగ్, రక్షణ శాఖ మంత్రి**

ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. క్షతగాత్రులకు చికిత్స అందించాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. 'ఇండియా' కూటమి శ్రేణులు సహాయక చర్యల్లో భాగం కావాలని విజ్ఞప్తి చేస్తున్నా.

**- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత**

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

### - 11 మంది నక్సల్స్ మృతి



**ఛత్తీస్‌గఢ్ :** రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతాబలగాలకు మావోయిస్టులు ఎదురుపడటంతో కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 11 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఈ విషయాన్ని నారాయణపూర్ ఐజీ సంజయ్ రాజ్ చెప్పారు. ఐజీ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం అంబూజ్‌మడ్‌లోని కోహకామెటా పోలీస్‌స్టేషన్ పరిధిలో భద్రతాబలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా అవతలివైపు నుంచి కాల్పులు మొదలవడంతో పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు. కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి.

## ఆగస్టు రెండోవారంలో నీట్-పీజీ పరీక్ష




**ఢిల్లీ :** పీజీ వైద్యవిద్యా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్- పోస్ట్ గ్రాడ్యుయేట్ (నీట్-పీజీ) 2024 పరీక్ష ఆగస్టు రెండోవారంలో జరుగనున్నది. సవరించిన పరీక్షా తేదీని వారంలోపు ప్రకటిస్తామని మంగళవారం అధికార వర్గాలు తెలిపాయి. ఆరోగ్యశాఖ, జాతీయ వైద్యశాస్త్ర పరీక్షల మండలి (ఎన్బీఈఎంఎస్) అధికారులతో కేంద్ర హోంశాఖ అధికారులు సోమవారం సమావేశమయ్యారు.

నీట్- పీజీ 2024 ఎంట్రన్స్ ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో నీట్-పీజీ 2024 పరీక్ష నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై టెక్నికల్ పార్టనర్ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), సైబర్ సెల్ అధికారులు చర్చించారు. సమర్థవంతంగా పరీక్ష నిర్వహణకు అవసరమైన చర్యలపైనా చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న టీసీఎస్ ప్రధాన ఎగ్జిక్యూటివ్‌ల బృందం.. పరీక్ష నిర్వహణా పద్ధతిలో వివిధ అంశాలను అధికారులకు వివరించినట్లు తెలుస్తున్నది.

# లోక్ సభ నిరవధిక వాయిదా

- ఒకరోజు ముందే వాయిదా
- లోక్‌సభలో కాంగ్రెస్‌పై సెటైర్ల వర్షం
- నిందితులను వదిలిపెట్టం
- ప్రధాని నరేంద్ర మోదీ



**ఢిల్లీ:** లోక్‌సభ 18వ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధాని నరేంద్ర మోదీ బదులిచ్చిన అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. జూన్ 24న ప్రారంభమైన 18వ లోక్‌సభ తొలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. జూన్ 24, 25వ తేదీల్లో కొత్త సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది. 26వ తేదీన 18వ లోక్ సభ స్పీకర్‌గా ఓం బిర్లా తిరిగి ఎన్నిక అయ్యారు. 27వ తేదీన లోక్ సభ, రాజ్యసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. 28వ తేదీను ఉభయ సభల సాధారణ కార్యకలాపాలు జరిగాయి. జూలై 1, 2వ తేదీల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో నీట్ వివాదం, మణిపూర్ అల్లర్లపై చర్చకు విపక్షాలు పట్టుబట్టాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ సభ తీర్మానం చేసింది. ఆ వెంటనే సభను స్పీకర్ ఓం బిర్లా నిరవధికంగా వాయిదా వేశారు.

**ఒకరోజు ముందే వాయిదా**

షెడ్యూల్ ప్రకారం రేపటితో సభా సమావేశాలు ముగియాల్సి ఉంది. ఒకరోజు ముందే సమావేశాలు వాయిదా వేశారు. నీట్ యూజీ పేపర్ లీక్ అంశంపై రేపు సభలో చర్చ జరపాలని విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. కానీ అంతలోనే సభ వాయిదా పడింది. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపే ప్రసంగం తర్వాత సభ వాయిదా పడింది. సభ నియమాల ప్రకారం నిర్దేశించిన అంశంపై మాత్రమే చర్చించేందుకు అవకాశం ఉంటుంది. ప్రత్యేక చర్చ జరపాలంటే బీఏసీలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

**కాంగ్రెస్‌పై మోదీ సెటైర్ల వర్షం**

**- ఆ మార్కులు 100కి కాదు..**

లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ.. కాంగ్రెస్‌పై సెటైర్ల వర్షం కురిపించారు. 99 మార్కులు వచ్చాయని ఓ బాలుడు సంతోషపడుతున్నాడని.. కానీ ఆ మార్కులు 100కి కాదు, 543కి వచ్చాయని ఎద్దేవా చేశారు. 13 రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు సున్నా సీట్లు వచ్చాయని.. సున్నా సీట్లు వచ్చినా కాంగ్రెస్ వాళ్లు హీరోల్లా ఫీల్ అవుతున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీజేపీ, కాంగ్రెస్ ఫేస్ టు ఫేస్ పోరులో కాంగ్రెస్ స్ట్రైక్‌రేట్ 26 శాతం మాత్రమేనంటూ దుయ్యబట్టారు. ఇదే సమయంలో.. ఆయన ఏపీలో బీజేపీ సాధించిన గెలుపు గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఏపీలో ఎన్డీఏ క్లీన్‌స్వీప్ చేసిందని పేర్కొన్నారు. దేశంలోని చాలా ప్రాంతాల్లోనూ ప్రజల ప్రేమను చూరగొన్నామన్నారు. అనేక రాష్ట్రాల ప్రజలు బీజేపీ పాలనను కోరుకుంటున్నారని.. తమ పనులు బాగున్నాయనే ఉద్దేశంతోనే ప్రజలు తమకు మూడోసారి ఛాన్స్ ఇచ్చారని చెప్పారు. ఈసారి తమ ఎన్డీఏ దక్షిణాదిలోనూ సత్తా చాటిందని అన్నారు. కేరళలో తమ పార్టీ ఖాతా తెరిచిందని, తమిళనాడులో కూడా తాము గణనీయమైన ఓట్లను సాధించామని చెప్పారు. మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్ ప్రజలు సైతం తమ వెంటనే ఉన్నారన్నారు.

ఈసారి కూడా కాంగ్రెస్ పక్కనే కూర్చోవాలని ప్రజలు తీర్పునిచ్చారని.. మూడోసారి కూడా సభలో నినాదాలు చేయాలని కాంగ్రెస్‌కు ప్రజలు చెప్పారని ప్రధాని మోదీ సెటైర్లు వేశారు. అర్థంపర్థం లేని నినాదాలతో కాంగ్రెస్ నేతలు కాలక్షేపం చేస్తున్నారని.. వారి ఆందోళనల్ని ప్రజలు చూస్తున్నారని హెచ్చరించారు. ప్రజా తీర్పుని గౌరవించాలని కాంగ్రెస్ నేతల్ని ఈ సందర్భంగా సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ ఫేస్ టు ఫేస్ పోరులో కాంగ్రెస్ స్ట్రైక్‌రేట్ 26 శాతం మాత్రమేనని గుర్తు చేశారు. మిత్రపక్షాల సహాయంతో కాంగ్రెస్ తన సీట్ల సంఖ్యను పెంచుకుందని.. ఒంటరిగా పోటీ చేస్తే గతంలో వచ్చిన ఫలితాలే వచ్చేవని అభిప్రాయపడ్డారు.

**నిందితులను వదిలిపెట్టం: ప్రధాని మోదీ**

నీట్ యూజీ పేపర్ లీక్ అంశం దేశాన్ని కుదిపేస్తోంది. ఈ అంశంపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ స్పందించారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంగళవారం ఆయన మాట్లాడారు. ఆ క్రమంలో పేపర్ లీకేజీ అంశంపై విచారం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీకి కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమని విద్యార్థులకు హామీనిచ్చారు.

నీట్ అక్రమాలపై విచారణ జరపాలని విద్యాశాఖ కోరడంతో సీబీఐ రంగంలోకి దిగింది. నీట్ పరీక్షకు సంబంధించి బీహార్ సహా రాజస్థాన్, గుజరాత్‌లో సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. జార్ఖండ్ హజారిబాగ్ ఓయాసిస్ స్కూల్‌లో అక్రమాలకు పాల్పడ్డారని గుర్తించారు. తప్పు చేసిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌ను అరెస్ట్ చేశారు. గుజరాత్ గోధారా స్కూల్‌కు చెందిన ఓనర్ జె జలరాం, జర్నలిస్ట్‌ను అదుపులోకి తీసుకున్నారు. పరీక్షలో సాయం చేస్తామని జలరాం స్కూల్ ఓనర్ అభ్యర్థుల నుంచి రూ.10 లక్షలు డిమాండ్ చేశారని సీబీఐ అధికారులు వివరించారు.